


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## ప్రధాని ముంగిట..
# స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్




రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు సోమవారం వెళ్లిన ఆయన.. మంగళవారం అక్కడి మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. 'స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోలవరం డయాఫ్రంవాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులొచ్చేలా చూడాలని కోరాం' అని చంద్రబాబు తెలిపారు.

- రాష్ట్ర పరిస్థితిని కేంద్రానికి సుదీర్ఘంగా వివరించా
- విశాఖ రైల్వే జోన్‌కు డిసెంబర్‌లో శంకుస్థాపన
- సౌత్ సిటీలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్
- 2027లో పనులు ప్రారంభంకావొచ్చు...
- రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని కోరాం
- 'విశాఖ ఉక్కు'కు శాశ్వత పరిష్కారం అడుగుతున్నా
- త్వరలోనే పోలవరం డయాఫ్రం పనులు ప్రారంభం

2 లో

## మీకోసం శుభవార్త!



ఎదురు చూడమన్న ఐటీ మంత్రి లోకేష్

- వివరాలు 3 లో..

## స్వామివారి గరుడసేవ..
# తిరుమల కిటకిట



- ఉదయానికే గ్యాలరీల్లో 2 లక్షల మంది
- మొత్తం 3.5 లక్షల మంది వచ్చారని అంచనా
- తెల్లవారుజాము 5 గంటల నుండి భక్తులకు అన్నప్రసాదాలు
- భక్తుల సేవలో దాదాపు 1500 మంది శ్రీవారి సేవకుల
- గ్యాలరీలలో ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈఓ, అదనపు ఈవో

- వివరాలు 9 లో..

సాగునీటి సంఘాల ఎన్నికలకు
## కసరత్తు

అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్

3

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్

12

## కాశ్మీర్‌లో ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమి హవా

# 14 నుండి 'పల్లె పండుగ'



- అన్ని గ్రామాల్లో 20 వరకు నిర్వహణ
- 30 వేల పనులకి పండుగ వాతావరణంలో శ్రీకారం
- రూ.4,500 కోట్ల నిధులతో ఉపాధి పనులకు గ్రామసభల ఆమోదం
- పనుల్లో పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ దిశానిర్దేశం

4 లో

టీడీపీ సానుభూతిపరులపై
## అక్రమ కేసులు, రౌడీషీట్లు



- పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిప్పుతూ వేధింపులు
- గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు
- రీ సర్వే మొత్తం లోప భూయిష్టం
- వైసీపీ నేతల కబ్జాలో భూములు
- న్యాయం చేయాలంటూ టీడీపీ నేతలకు పలువురి వినతి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన నేతలు దేవినేని, పల్లె, వర్ల

6 లో

వరద సాయంపై దుష్ప్రచారమా...
## సిగ్గుందా జగన్‌రెడ్డి?



- రూ.203.3 కోట్లు ఖర్చు చేస్తే రూ.534 కోట్లు మింగేశామని రోత రాతలా?
- మీ ప్రభుత్వంలో ఎగ్ పఫ్‌ల పేరుతో రూ.3.5 కోట్లు మింగేసింది నిజం కాదా?
- రూ.5 వేల కోట్లు విలాసాలు, ప్రచార పిచ్చికి దుర్వినియోగం చేసి భ్రష్టు పట్టించావు
- తాడేపల్లి ప్యాలెస్‌లో వరద సాయం పేరుతో అందినంత దండుకోలేదా?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజం

7 లో



నేడు దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్న
## సీఎం దంపతులు

3



## స్వర్ణాంధ్ర సాధనకు కలిసి రావాలి

- మంత్రి డోలా పిలుపు
- స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌పై ఒంగోలులో సమావేశం
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు
- అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్న మంత్రి

5



కేసుల నుంచి తప్పించుకోవడానికి
## జగన్ ఢిల్లీ యాత్రలు

- అందుకోసమేగా పార్టీ పెట్టింది.. కాదని చెప్పగలరా?
- మోదీ కాళ్ల ముందు సాగిలపడింది దానికోసమేగా?
- ఆయన రాష్ట్రానికి చేసిన మేలు ఒక్కటైనా ఉందా?
- దగుల్బాజీ పత్రిక లైసెన్సును రద్దు చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

5



ఆహార భద్రతా ప్రమాణాల సంస్థతో
## ఏపీ ఒప్పందం

- రూ.88.41 కోట్లతో ఆహార పరీక్షల ప్రయోగశాలలు
- తిరుమల, కర్నూలులో రూ.40 కోట్లతో ఏర్పాటు
- ఒంగోలు, ఏలూరులో ప్రాథమిక పరీక్షల ల్యాబ్‌లు
- 22 జిల్లాల్లో ఫుడ్ టెస్టింగ్ లేబోరేటరీలకు చర్యలు
- మంత్రి సత్యకుమార్ సమక్షంలో ఎంఓయూపై సంతకాలు

4

## ప్రధాని ముంగిట..

# స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్

ఢిల్లీ: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గడిచిన ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ప్రధాని మోదీకి వివరించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు సోమవారం వెళ్లిన ఆయన.. మంగళవారం అక్కడి మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని ప్రధానికి వివరించానన్నారు. 'స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ గురించి ప్రధానికి వివరించా. పోలవరం డయాఫ్రంవాల్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి. అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధులొచ్చేలా చూడాలని కోరాం' అని చంద్రబాబు తెలిపారు.



- రాష్ట్ర పరిస్థితిని కేంద్రానికి సుదీర్ఘంగా వివరించా
- విశాఖ రైల్వే జోన్‌కు డిసెంబర్‌లో శంకుస్థాపన
- సౌత్ సిటీలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్
- 2027లో పనులు ప్రారంభంకావొచ్చు...
- రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలని కోరాం
- 'విశాఖ ఉక్కు'కు శాశ్వత పరిష్కారం అడుగుతున్నా
- త్వరలోనే పోలవరం డయాఫ్రం పనులు ప్రారంభం



### విశాఖ రైల్వే జోన్‌కు డిసెంబరులో శంకుస్థాపన

'రాష్ట్రంలోని జాతీయ రహదారుల పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రధానిని కోరాను. కేంద్రం నుంచి రావాల్సిన గ్యాస్ రాయితీ గురించి వివరించాను. డిసెంబరు నుంచి అమరావతిలో రోడ్లు, ఇతర నిర్మాణాలు ప్రారంభమవుతాయి. విశాఖ రైల్వే జోన్ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడాను. విశాఖ రైల్వే జోన్‌కు గత ప్రభుత్వం భూమి ఇవ్వకుండా కాలయాపన చేసింది. కూటమి ప్రభుత్వం రాగానే రైల్వే జోన్‌కు భూమిని కేటాయించాం. డిసెంబర్‌లో విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తాం. విశాఖ రైల్వే జోన్‌లోనే వాల్తేరు రైల్వే డివిజన్ ఉంటుంది. జటిలమైన సమస్యను పరిష్కరించాం. హౌరానుండి చెన్నై నేషనల్ హైవే రెండు లేన్లను నాలుగు లేన్లుగా మారుస్తున్నారు. గూడ్స్, రైళ్ల రాకపోకలు పెరుగుతాయి. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ప్రతి పట్టణం అనుసంధానమవుతుంది. తద్వారా ఏకకాలంలో ఎకనమిక్, పోర్టు డెవలప్‌మెంట్‌తోపాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విజయవాడ నుంచి అమరావతి లైన్‌కు, మచిలీపట్నంనుంచి రేపల్లె రైల్వేలైనుకు కేంద్రం అంగీకారం తెలిపింది. బుల్లెట్ ట్రైన్ ద్వారా సౌత్ ఇండియాలోని నాలుగు ప్రధాన (అమరావతి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు) నగరాలను అనుసంధానించాలని కోరాం. దేశంలోని కీలకమైన ఎకనమిక్ హబ్‌లగుండా బులెట్ ట్రైన్ ప్రయాణం ఉంటుంది. బులెట్ ట్రైన్ అనుసంధానంతో ఎకానమీ ఆక్టివిటీస్ పెరుగుతాయని భావిస్తున్నాం. 2027 నాటికి బులెట్ ట్రైన్ పనులు ప్రారంభమవుతాయని అనుకుంటున్నా. రాష్ట్రంలోని ప్రతీ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పూర్తి చేయాలని కోరాం. నడికుడి టు శ్రీకాళహస్తి, కోటపల్లి టు నరసాపురం, రేపల్లె- బాపట్ల, కడప టు బెంగళూరు లైన్ల కోసం మ్యాచింగ్ గ్రాంట్ అడుగుతున్నారు. ఇప్పటికే రూ.75 వేల కోట్ల రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయి అని సీఎం చంద్రబాబు వివరించారు.

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఏపీలో నెలకొల్పేందుకు కేంద్రం సానుకూలంగా ఉంది. దీంతో సెమీ కండక్టర్స్ ఇండస్ట్రీకి డిమాండ్ పెరుగుతుంది. దీనిపైనా వర్క్అవుట్ చేయాలి. లాభనష్టాలు బేరీజు వేసుకుని ముందుకెళ్తాం. ఫ్యాబ్రికేషన్ ఇండస్ట్రీకి ఏపీని కేరాఫ్ అడ్రెస్‌గా నిలిపి, తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. డేటా సెంటర్‌కు భవిష్యత్తులో మంచి ఫ్యూచర్ ఉంటుంది. ఇప్పటికే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పలు ప్రతిపాదనలు పంపాం. ఏపీలో దీనికి సంబంధించిన వ్యవస్థను రూపొందిస్తాం. ఏఐని సమగ్రంగా వినియోగించి సత్వర పాలనలో సత్వర ఫలితాలు సాధిస్తాం. ఏపీలో ఈనెల 22, 23 తేదీల్లో డ్రోన్ సమ్మిట్ నిర్వహిస్తాం. గతంలో ఐటీని ప్రోత్సహించించిన విధంగా నేడు కృత్రిమ మేథను ప్రోత్సహిస్తాం. హెల్త్ రికార్డుల ద్వారా హార్ట్ ప్రాబ్లమ్, కేన్సర్ ఎంతమందికి ఉందనేది చూసి నిర్ణయాలు త్వరితగతిన తీసుకోవచ్చు. విజయవాడ వెస్టర్న్ బైపాస్ పూర్తవ్వగానే ఈస్టర్న్ బైపాస్ ప్రారంభమవుతుందని నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారు.




రాష్ట్రంలోని స్టేట్ హైవేలు పూర్తి చేయాలని జాతీయ రహదారుల మంత్రి నితన్ గడ్కరీని కోరాం. రహదారులకు సంబంధించి ఇప్పటికే రూ.50 వేల కోట్ల విలువైన పనులు నడుస్తున్నాయి. రెండేళ్లలో యుద్ధ ప్రాతిపదికన హైవేలు పూర్తి చేయాలని కోరాం. కుప్పం- హొసూరు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ రోడ్, మూలపేట నుండి వైజాగ్ గ్రీన్ ఫీల్డ్ రహదారి ఏర్పాటుతో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయాలని కోరాం. భోగాపురం ఎయిర్ పోర్టుకు, విశాఖ బీచ్‌కు ఈ రోడ్‌ను అనుసంధానిస్తాం. 2025 డిసెంబర్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తి చేయాలని కేంద్రాన్ని కోరాం. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ హైవే ఏర్పాటు కోరుతూ కేంద్రానికి నివేదించాం. అమరావతి 183 కి.మీ ఔటర్‌రింగ్ రోడ్‌పైనా కేంద్రంతో చర్చించాం. ఏపీ జీఎస్టీ వదులుకోవడంతోపాటు ప్రభుత్వ స్థలాలు ఇవ్వడానికి సిద్ధమని తెలిపాం. రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని కోరాం. గత ప్రభుత్వం అనంతపురం, అమరావతి హైవేను అమరావతి కడపకు మార్చింది. కొత్తవలసలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే సాలూరుకు మార్చారు. సముద్రతీరం వెంట 22 వేల ఎకరాలు సాల్ట్ ల్యాండ్ ఉంది. దాన్నికూడా అప్పగిస్తే ఇండస్ట్రియల్‌కు ఉపయోగించుకోవచ్చని కోరాం. గత ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో చేయదు. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కుల పనులు కూడా ప్రారంభిస్తాం. లెథర్ పాలసీ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తాం. పీఎం ఉజ్వల కింద ఏపీకి ఇవ్వాల్సిన 65 లక్షల కనెక్షన్లు ఇవ్వాలని కోరాం. దీపం పథకం కింద కేటాయించాలని కేంద్ర మంత్రి హర్ దీప్ సింగ్‌ను కోరాం. బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటుపైనా అధ్యయనం జరుగుతోంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపాడులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఎన్.హెచ్.పీ.సీ రూ.లక్ష కోట్ల పెట్టుబడితో ఏపీ జెన్‌కో గ్రీన్ హైడ్రోజన్ కోసం ముందుకెళ్తున్నాం. వచ్చే నెలలో ఈ ప్రాజెక్టుకు విశాఖలో ఫౌండేషన్ వేస్తాం. విశాఖ ఉక్కుపై కేంద్ర ఉక్కు శాఖామంత్రి కుమారస్వామితో చర్చించాం. ప్రత్యామ్నాయ అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నాం. రూ.15 వందల కోట్లు ఇప్పటిదాకా నిధులు కేటాయించారు. ఇబ్బందులను అధిగమించుకుని ముందుకెళ్లాలని చూస్తున్నాం. విశాఖ ఉక్కు తెలుగు ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. కొంత యాజమాన్య నిర్ణాయాల కారణంగా విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాల్లో పడింది. సెయిల్‌లో విలీనం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తాం. తాత్కాలిక నిధులతో సమస్య పరిష్కారం కాదు. ప్రైవేటైజేషన్ కాకుండా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నాం. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ నిధులను సరిగా వినియోగించలేదు. కుళాయి ద్వారా నీళ్లందించే అవకాశాన్ని ఉపయోగించలేదు. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి గత ప్రభుత్వం ఇష్టారీతిన అప్పులు చేసింది. రూ.10 లక్షల కోట్లకుపైగా అప్పుల భారాన్ని గత ప్రభుత్వం మిగిల్చింది. రాష్ట్రానికి ఆర్థిక సాయం కోసమే కేంద్రంతో పదేపదే మాట్లాడుతున్నాం. ఏపీలో జాతీయ రహదారులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. చిన్నపాటి భూ సమస్యలు కూడా పరిష్కరించలేదు. రైల్వేలైన్ల గురించి, అండర్ పాస్‌లు, స్టేషన్ల ఆధునీకరణ గురించి పట్టించుకోలేదు. కనీసం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయి. కేంద్రం ఇచ్చిన నిధుల్లో ఖర్చు పెట్టిన వాటికి కనీసం గత ప్రభుత్వం యూసీలు కూడా ఇవ్వలేదని సీఎం చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారు.





# మీకోసం శుభవార్త!

### ఎదురు చూడమన్న ఐటీ మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రజలకు ఆసక్తికరమైన ట్వీట్ చేశారు ఐటీ మంత్రి నారా లోకేష్. ఈ రోజు ఓ ప్రతిష్ఠాత్మకమైన వ్యక్తితో సమావేశమయ్యాను. ప్రముఖ పారిశ్రామిక సంస్థ టాటా సన్స్ బోర్డు ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశం ముగిసింది. మీకోసం ఆసక్తికరమైన, ఆనందదాయకమైన సమాచారం ఉంది. అది బుధవారం వెల్లడిస్తా. అప్పటి వరకూ ఎదురు చూడండి' అంటూ ఎక్స్ వేదికగా నారా లోకేష్ ట్వీట్ చేశారు. లోకేష్ ట్వీట్ అటు సోషల్ మీడియాలోనూ వైరల్ అవుతోంది.

తెదేపా అధికారంలోకి వచ్చాక చంద్రశేఖరన్‌తో లోకేశ్ భేటీ ఇది రెండో సారి. ఆగస్టు 16న సీఎంను కలిసేందుకు సచివాలయానికి వచ్చిన చంద్రశేఖ రన్‌తో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడుల కున్న అవకాశాలు, ప్రోత్సాహకాలను వివరించారు. ప్రధానంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్, రెన్యూవబుల్ ఎనర్జీ, టెలీ కమ్యూనికేషన్స్, కెమికల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆహార ఉత్పత్తుల రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అన్ని వనరులున్నాయని.. పెట్టుబడులతో రాష్ట్రా నికి రావాలని కోరారు. రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని కూడా వివరించారు. దీనికి సహకరించే అన్ని రకాల పరిశ్రమలకు తాము మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. లోకేశ్ ప్రతిపాదనలపై చంద్రశేఖరన్ స్పందిస్తూ.. ఏపీలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నామని, పూర్తిస్థాయి ప్రతిపాదనలతో మరోమారు కలుస్తామని అప్పట్లో వెల్లడించారు. ఈ పరిణామం నేపథ్యంలో తాజాగా వీరిద్దరి భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. దీన్నిబట్టి రాష్ట్రంలో టాటా గ్రూపు పెట్టుబడులపైనే బుధవారం కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు చర్చ జరుగుతోంది. లోకేశ్ ట్వీట్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. "టీసీఎస్ కంపెనీకి, ఏపీ ప్రజలకు కంగ్రాట్స్' 'ఎక్స్ లెంట్... రేపటి కోసం వేచిచూస్తున్నాం'.. 'రాష్ట్రాభివృద్ధి కోసం తండ్రి ఢిల్లీలో.. కొడుకు అమరావతిలో..." అని ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు.

ఇదిలావుంటే -టాటా సన్స్ ట్వీట్ చేసిన కొద్దిసేపటికే ఐటీ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా మరో ట్వీట్ పోస్టు చేశారు. 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో వివిధ పెట్టుబడి అవకాశాలను అన్వేషించడానికి మంగళవారం హౌస్ ఆఫ్ హీరానందానీ డైరెక్టర్ హర్ష్ హీరానందనిని కలిశాను. రాయలసీమలో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ మరియు వైజాగ్‌లో గ్రేడ్ ఏ కార్యాలయ స్థలాలను అభివృద్ధి చేయడం గురించి చర్చించాము' అంటూ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## నేడు దుర్గమ్మకు పట్టువస్త్రాలు

# సమర్పించనున్న సీఎం దంపతులు



విజయవాడ (చైతన్య రథం): దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మూలా నక్షత్రం రోజున విజయవాడ దుర్గమ్మ సరస్వతీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ వేడుకను తిలకించేందుకు దాదాపు రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో మూలా నక్షత్రం ఏర్పాట్లపై మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మోడల్ గెస్ట్ హౌస్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణతో పాటు కలెక్టర్ సృజన,సీపీ రాజశేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లపైనా మంత్రి సమీక్షించారు. అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ.. "మూల నక్షత్రం రోజున ప్రత్యేక పూజల కోసం భక్తులు అధికంగా వస్తారు. ఉదయం 3గంటల నుంచి ప్రారంభమయ్యే క్యూలైన్లు అన్నీ ఉచితమే. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, మజ్జిగ, పాలు పంపిణీ చేస్తాం. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు ముఖ్యమంత్రికి సమయాన్ని కేటాయించాం. ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులకు బంగారు వాకిలి నుంచి దర్శనం ఉంటుంది. సీఎం, ఆయన కుటుంబీకులు అంతరాలయ దర్శనం చేసుకుంటారు" అని మంత్రి ఆనం వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి

### - జ్యోత్స్న మృతికి చంద్రబాబు సంతాపం



అమరావతి(చైతన్యరథం): రాజస్థాన్‌లో విజయవాడ బార్ అసోసియేషన్ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్న ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి జ్యోత్స్న మృతి చెందడంపై చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థినులను చైతన్యపర్చేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించిన జ్యోత్స్న మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన సీఎం... కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

బస్సు ప్రమాదానికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని, అవసరమైన సాయం అందించాలని ముఖ్య మంత్రి కార్యాలయ అధికారులను చంద్రబాబు ఆదేశించారు.తొలుత సమాచారం తెలిసిన వెంటనే రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్‌శర్మతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ఘటనలో బాధితులకు అవసరమైన సాయం అందిచాలని కోరిన సిఎం, అడ్వకేట్లు తిరిగి ఇంటికి రావడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సీఎం భజన్ లాల్ శర్మను చంద్రబాబు కోరారు.

### మహిళా సాధికారత కోసం ఉద్యమించిన

## జ్యోత్స్న మృతి కలచివేసింది

### - మంత్రి నారా లోకేష్ సంతాపం

అమరావతి(చైతన్యరథం): రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి గొల్లపల్లి జ్యోత్స్న మృతి చెందటం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. మహిళా భద్రత, సాధికారత కోసం ఉద్యమించిన జ్యోత్స్న మృతి తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానన్నారు. విహారయాత్ర విషాదయాత్రగా మారడం బాధాకరం. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేంద్ర ప్రసాద్, ఇతర న్యాయవాదులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు.

### ఎన్టీఆర్ భవన్‌లో

# తెలుగు మహిళల 'బతుకమ్మ'



హైదరాబాద్ (చైతన్యరథం): హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళల ఆధ్వర్యంలో 'బతుకమ్మ' వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి పద్మావతి ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలను పాడి, ఆడారు.

బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక సమష్టి చైతన్యానికి ప్రతీక. నవ చైతన్యంతో జీవనాన్ని అనుగ్రహించే ప్రాణ శక్తి బతుకమ్మ. పుష్పాలతో దైవాన్ని ఆరాధించడం పరిపాటి. అయితే, ఆ పూల అమరికనే దైవస్వరూపంగా భావించి పూజించడమే బతుకమ్మ విశిష్టత. సమస్త ప్రకృతికి సూచికగా పూల దొంతరలను పేర్చి నవరాత్రుల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మను ఆట, పాటలతో ఆరాధిస్తారు.

బతుకమ్మ ఆడిన వారిలో పార్టీ జాతీయ పార్టీ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, సూర్యదేవర లత, మేక సుభాషిణి, ప్రమీల, సరస్వతి, ఆశాబిందు, సురేఖ, లలిత, శశికళ, మల్యావతి, ఝాన్సీ, అజ్మీరా ప్రేమలత, మహిళా కార్యకర్తలు, పార్టీ అభిమానులు, తదితరులు

తెలుగుదేశం పార్టీ నాయకులు అజ్మీరా రాజునాయక్, శ్రీనివాసా నాయుడు, మ్యాడం రామేశ్వర్ రావు, పోలంపల్లి అశోక్, పైడి గోపాల్ రెడ్డి, కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, వేజెండ్ల కిశోర్, శ్రీశైలం మహానంది, నాయుడు రామకోటేశ్వర్ రావు, రత్నాకర్ రావు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలకు కసరత్తు

### - అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. సాగునీటి సంఘాల ఎన్నికలు, నోటిఫికేషన్, నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో సచివాలయం నుంచి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంతళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థలకు సరైన కేటాయింపులు లేక సాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయన్నారు. సాగునీటి సంఘాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. సాగునీటి వ్యవస్థకు పునరుజ్జీవం కల్పించాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం మేరకు సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుపుతున్నా మన్నారు. నవంబర్ కల్లా సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి నిమ్మల ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడా కమిషనర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ సీఈలు, ఎస్ఈలు పాల్గొన్నారు.

# 14 నుండి 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు'

- అన్ని గ్రామాల్లో 20 వరకు నిర్వహణ
- 30 వేల పనులకి పండుగ వాతావరణంలో శ్రీకారం
- రూ.4,500 కోట్ల నిధులతో ఉపాధి పనులకు గ్రామసభల ఆమోదం
- పనుల్లో పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు, అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ దిశానిర్దేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 14నుంచి 20వ తేదీ వరకు 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు' నిర్వహించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. ఈమేరకు మంగళ వారం రాష్ట్రసచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాల్లో ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాధి కల్పించటం, సుస్థిర ఆస్తులు ఏర్పాటు చేసి జీవనోపాధులు మెరుగుపరచటం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ చట్టం ద్వారా ఉపాధి వేతనదారులకు కల్పించిన హక్కులను అమలు చేయాలన్నారు. పని కోరిన 15రోజులలో పని పొందే హక్కులేని పక్షంలో నిరుద్యోగ భృతి, పని ప్రదేశం నివాసానికి 5 కి.మీ.కంటే దూరం ఉంటే రోజూ కూలీకి అదనంగా 10శాతం వేతనం, పని ప్రదేశాల్లో ప్రథమచికిత్స, తాగు నీరు, నీడ వంటి సౌకర్యాలు కల్పించడం, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన వేతన రేటు రూ.300 ఇవ్వడం,పని ప్రదేశంలో కూలి మరణించినా, పూర్తిగా అంగవైకల్యానికి గురైనా ఆ కుటుంబానికి రూ.50,000నష్ట పరిహారంవంటి హక్కులనువారికి అందించాలని సూచించారు.

### 13,326 గ్రామ పంచాయతీల్లో విజయవంతంగా గ్రామసభలు

ఈ ఏడాది ఆగస్ట్ 23న రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయితీల్లో మునుపెన్నడూ లేని విధంగా అందరి సహకారంతో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించాం. ఇందుకుగాను వరల్డ్ రికార్డ్ అవార్డు అందుకున్నాం. ఈ కార్యక్రమం మీ అందరి సహకారంతో చేయగలిగాం. అందుకు మీ అందరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఉపాధి హామీ పథకంలో మే 20వ తేదీ నుండి పెండింగ్ ఉన్న కూలీల వేతనాలను రూ. 2081 కోట్లను చెల్లించాం. ఉపాధి హామీ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరం మొత్తానికి సరిపడా రూ.4500 కోట్ల రూపాయల పనులకు గ్రామ సభల ఆమోదం తీసుకున్నారు. గ్రామసభల తీర్మానాల ఆధారంగా ఉపాధి హామీ పథకం కింద ఇప్పటివరకు 26,715 పనులకు 2,239 కోట్ల రూపాయలకు జిల్లా కల్లెక్టర్లు పరిపాలనా ఆమోదం ఇచ్చారు. పల్లె పండుగ కార్యక్రమంలో రూ.4,500కోట్ల నిధులతో 30వేల పనులకు శ్రీకారం చుడతామని పవన్ అన్నారు.

### పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచాలి

గ్రామాల్లో మరింత పారదర్శకత, ప్రజల్లో జవాబుదారీతనం పెంచేందుకుగాను మంజూరైన పనులకు పండుగ వాతావరణంలో భూమిపూజ చేయడానికి సంకల్పించాం. ఈనెల 14 నుండి 20 వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో "పల్లెపండగ - పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో ఈ పనులకు పెద్దఎత్తున భూమి పూజ చేయాలి. శాసనసభ్యులకు ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలి. శంకుస్థాపన కోసం గ్రామ పంచాయితీలు, ఎమ్మెల్యేల వారీగా రోజువారీ రూట్ మ్యాప్‌లను సిద్ధంచేయాలి. గ్రామ సచివాలయ, ఉపాధి హామీ,లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు.

### కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యకలాపాలు

ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులపై అవగాహన కల్పించాలి. పని ఉపయోగం, భవిష్యత్తులో వాటి నిర్వహణపై ప్రజల్లో అవగాహన, బాధ్యత పెంచాలి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ఎలా విజయవంతంగా నిర్వహించామో, అలాగే ఈ "పల్లెపండగ - పంచాయతీ వారోత్సవాలు" నిర్వహించడానికి కృషి చేద్దాం. అలాగే ప్రతి గ్రామ పంచాయితీలో అందరికీ కనిపించేలా 2024-25 సంవత్సరంలో చేపట్టబోయే పనులు, పూర్తి చేసిన పనుల వివరాలు తెలియపరిచే "సిటిజెన్ నాలెడ్జ్ బోర్డు" ఏర్పాటు చేయాలని పవన్ సూచించారు.

### ఫార్మ్ పాండ్లు, గోకులాల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం

ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో పండ్ల తోటలు, ఫార్మ్ పాండ్లు, గోకులాలు వంటి ఆస్తుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నీటి ఎద్దడి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చెక్ డ్యాంలు, కుంటలు నిర్మించి భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చేయాలి. అన్ని ప్రభుత్వ సంస్థల భవనాల్లో పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో రూఫ్ టాప్ హార్వెస్టింగ్ కట్టడాలను నిర్మించాలి.

ఇప్పటికే ప్రారంభించిన పనుల్లో భాగంగా సిమెంట్‌రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్లను సంక్రాంతి నాటికి పూర్తిచేసి పెద్దఎత్తున అన్ని గ్రామాల్లో మళ్లీ ఘనంగా పల్లె పండుగ నిర్వహించుకుందామని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. అనంతరం.. కలెక్టర్లతో మాట్లాడి జిల్లాల్లో పరిస్థితులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక, సిమెంట్, తదితర విషయాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, డ్వామా పీడీలు, జడ్పీ సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, ఉపాధి ఏపీవోలు పాల్గొన్నారు.

---

### ఈ నెల 19న వాషింగ్టన్ డీసీలో

## అట్లతద్దె వేడుకలు

- లోగోను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- ఏపీ రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ



అమెరికా (చైతన్యరథం): తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దమైన అట్లతద్దె పండుగను వాషింగ్టన్ డీసీలో ఈనెల 19న ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రవాసాంధ్రులు తెలిపారు. ఆ రోజు ఉదయం 11 నుంచి సాయంత్రం 6గంటల వరకు.. ముగ్గులు, ఆటల పోటీలు,భరతనాట్యం,కూచిపూడి... తదితర సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. అందుకు సంబంధించిన లోగోను ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అక్కడ ఆవిష్కరించారు. తెలుగువారికి ప్రత్యేకమైన అట్లతద్దె లాంటి పండుగలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతిని కాపాడటానికి ప్రవాసాంధులు విశేష కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. తెలుగు భాష, కళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ... వారి పిల్లలకూ నేర్పించడం అభినందనీయమన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ ను అధికారికంగా నిర్వహిస్తున్నారని, రాష్ట్రంలోనూ అట్లతద్దెను అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జీడబ్ల్యూటీసీఎస్ పూర్వ అధ్యక్షురాలు సాయిసుధ పాలడుగు ఆయనను కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి అట్లతద్దెను అధికారికంగా నిర్వహించేలా కృషిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలుగు మహిళలకు అట్లతద్దె ఎంతో ఇష్టమైన పండుగని సాయిసుధ పాలడుగు అన్నారు. ఈ కార్యక్రమంలో సుధ కొండపు, అనిత మన్నవ, నవ్య ఆలపాటి, నీలిమా చనుమోలు, సరిత బొల్లినేని, ఇందు చలసాని, శిరీష నర్రా, సుష్మ అమృతలూరి, మల్లి నన్నపనేని, వల్లి కుర్రే, సరిత ముల్పూరి తదితరులు పాల్గొన్నారు.

---

## ఆహార భద్రతా ప్రమాణాల సంస్థతో ఏపీ ఒప్పందం

- రూ.88.41 కోట్లతో ఆహార పరీక్షల ప్రయోగశాలలు
- తిరుమల, కర్నూలులో రూ.40 కోట్లతో ఏర్పాటు
- ఒంగోలు, ఏలూరులో ప్రాథమిక పరీక్షల ల్యాబ్‌లు
- 22 జిల్లాల్లో ఫుడ్ టెస్టింగ్ లేబోరేటరీలకు చర్యలు
- మంత్రి సత్యకుమార్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాలను మరింత పెంపొందించడానికి భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఏఐ)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.88.41 కోట్లతో మంగళవారం న్యూఢిల్లీలో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సమక్షంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.కమలవర్ధన రావు, ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సి.హరి కిరణ్, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాలను బలోపేతం చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ముందుకొచ్చిందని, ఇందుకోసం పూర్తి సహకారం అందిస్తామని కమలవర్ధనరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రధానంగా ఏపీలో ఆహార పరీక్షల ప్రయోగశాలలు (ఫుడ్ టెస్టింగ్ లేబోరేటరీస్) ఏర్పాటు చేసేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ సుముఖత వ్యక్తం చేసింది. రూ.20 కోట్లతో తిరుమల,మరో రూ.20కోట్లతో కర్నూలులో ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ల్యాబ్‌లను నెలకొల్పేందుకు ఒప్పందం కుదిరింది.అలాగే ఏలూరు, ఒంగోలులో ప్రాథమిక ఆహార పరీక్షల ప్రయోగశాలలు(బేసిక్ ఫుడ్ టెస్టింగ్ లేబోరేటరీస్) ఒక్కొక్కటి రూ.7.5 కోట్లతో మొత్తం రూ.13 కోట్లతో నెలకొల్పనున్నారు. రాష్ట్రంలో ఆహార శాంపిళ్ల సేకరణ, విశ్లేషణ కోసం రూ.12 కోట్లు, ఆహార భద్రతా ప్రమాణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రూ.11 కోట్లు కేటాయించేందుకు ఒప్పందం కుదిరింది. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ లేబోరేటరీలతో పాటు అదనంగా మరో 22 లేబోరేటరీలను టర్న్ కీ విధానంలో వినియోగించేందుకు రూ.15 కోట్లు కేటాయించేందుకు సూత్రప్రాయంగా అంగీకారం కుదిరింది.

### ప్రతి జిల్లాకొక ఆహార పరీక్ష ప్రయోగశాల

రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తామని మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అవసరమైన మానవవనరులు, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తాజాగా కుదుర్చుకున్న ఒప్పందం ఇందుకు దోహదం చేస్తుందన్నారు. ఫుడ్ సేఫ్టీ ఇండెక్స్‌లో దేశంలోనే ఏపీ సముచిత స్థానం పొందేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార భద్రతా అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహించి భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. ప్రతి జిల్లాకొక ఆహార పరీక్ష ప్రయోగశాల కావాలని మంత్రి కోరగా అందుకు రూ.15 కోట్లు కేటాయి స్తామని ఎఫ్ఎస్ఎస్ఏఐ సీఈవో కమలవర్ధనరావు అంగీకరించారు. రూ.140 కోట్లతో రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాలను మెరుగుపర్చడం ద్వారా గణనీయమైన అభివృద్ధిని సాధించామని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సి.హరికిరణ్ పేర్కొన్నారు. అతి త్వరలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల నియామక ప్రక్రియను ప్రారంభించి పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు.

# స్వర్ణాంధ్ర సాధనకు కలిసి రావాలి

- మంత్రి డోలా పిలుపు
- స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్‌పై ఒంగోలులో సమావేశం
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు
- అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్న మంత్రి



ఒంగోలు (చైతన్యరథం): స్వర్ణాంధ్ర- 2047 విజన్ అజెండాతో సీఎం చంద్రబాబు తలపెట్టిన రాష్ట్ర పునర్నిర్మాణ మహా యజ్ఞంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపు ఇచ్చారు. స్వర్ణాంధ్ర - 2047 విజన్ రూపకల్పనలో భాగంగా ప్రకాశం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో వర్క్‌షాప్ నిర్వహించారు. మంత్రి డోలా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూప కల్పనకు సమగ్ర కసరత్తు చేపట్టిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100సంవత్సరాలు పూర్తయ్యే 2047నాటికి వికసిత్ భారత్ లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించగా, అందులో భాగంగా స్వర్ణాంధ్ర - 2047 విజన్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన కోసం అన్ని జిల్లాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈసమావేశం ఏర్పాటు చేశారన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పూర్తిగా రూపు మాపి, ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెంచాలన్న లక్ష్యంతో విజన్ డాక్యుమెంట్ తయారవుతోందన్నారు. ప్రైమరీ సెక్టార్‌ను మరింతగా బలోపేతం చేయటంలో భాగంగా వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మండలం యూనిట్‌గా జిల్లాలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించేలా ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. యువతకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అమలు చేస్తూ వారి సేవలను సమర్థవంగా వినియోగించుకొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. స్కిల్ సెన్సెస్ చేపడుతూ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశ్రామిక రంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఫార్మా, గ్రానైట్ రంగాలకు మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింతగా అభివృద్ధి చేయటంలో భాగంగా వెలుగొండ ప్రాజెక్ట్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రత్యేకదృష్టి సారించినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో వీలైనంత వరకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలను చేపట్టి నీటి సంరక్షణ చర్యలు సమర్ధవంతంగా చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. మార్కాపురం మెడికల్ కళాశాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దొనకొండ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాలో భూసమస్యలపై దృష్టి సారించామని,అందులో భాగంగా త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రకాశం జిల్లాను 2047 నాటికి స్వర్ణ ప్రకాశంగా ముందుకు తీసుకెళ్ళేందుకు జిల్లాలో వ్యవసాయ, విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఉన్న వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవడం ద్వారా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకు, భవిష్యత్ తరాల కోసం ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని మంత్రి డోలా పిలుపు ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ తయారీపై శాఖల వారీగా అన్ని విషయాలపై అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అన్ని రంగాల ప్రజలను భాగస్వాములు చేసి అందరి సలహాలు, సూచనలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగానే ప్రజాప్రతినిధులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో తనను హౌసింగ్, అర్బన్ డెవలప్‌మెంట్ పార్లమెంటరీ కమిటీకి చైర్మన్‌గా నియమించారన్నారు. ఈ కమిటీలో అమృత్, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. రానున్న రోజుల్లో ప్రకాశం జిల్లా అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలను, సూచనలు తెలియ చేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పరిశ్రమలు, జల వనరులు, ఆర్‌డబ్ల్యూఎస్, పర్యాటక శాఖలు రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల నుంచి తప్పించుకోవడానికి జగన్ ఢిల్లీ యాత్రలు

- అందుకోసమేగా పార్టీ పెట్టింది.. కాదని చెప్పగలరా?
- మోదీ కాళ్ల ముందు సాగిలపడింది దానికోసమేగా?
- ఆయన రాష్ట్రానికి చేసిన మేలు ఒక్కటైనా ఉందా?
- దగుల్బాజీ పత్రిక లైసెన్సును రద్దు చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి(చైతన్యరథం): కటకటాల్లోకి వెళ్లకుండా చూసుకునేందుకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకెళ్లి గల్లీ గల్లీ తిరిగి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన జగన్ రెడ్డి ఏనాడూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రానికి నిధులు తెచ్చేందుకు ఢిల్లీకి వెళ్లలేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల అయన మాట్లాడారు.నేతల కాళ్లు పట్టుకుని తన సొంత ప్రయోజనాలకోసం పాటుపడ్డారే తప్ప జగన్ ఢిల్లీకి వెళ్లి రాష్ట్రానికి చేసినమేలు ఒక్కటైనా ఉందా అని ప్రశ్నించారు. జగన్ రాజకీయ ప్రస్తానమంతా కేసుల నుంచి తప్పించు కోవడానికే వెచ్చించారే తప్ప ప్రజాసేవ ఏనాడూ చేయలేదన్నారు. కొందరు ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని చెప్పి పబ్బం గడుపుకుంటుంటారు.. జగన్ ఆ కోవకు చెందినవాడేనని అన్నారు. జగన్ రాజకీయాల్లోకి వచ్చి పార్టీపెట్టే నాటికే అయనపై బోలెడు కేసులున్నాయి.ఆయనకు పెద్ద క్రిమినల్ చరిత్ర ఉంది. 16 నెలలు చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా కూడా ఉన్నాడు. కేసుల నుంచి తప్పించుకోవడానికి, కేసుల నుంచి రక్షణ పొందడానికి, జైలుకు పోకుండా తనకు తాను కాపాడుకోవడం కోసం ఆయన రాజకీయ పార్టీ పెట్టి రాజకీయాలు నడుపుతున్నాడంటాను. దీనికి జగన్ సమాధానం చెప్పగలరా? కాదనగలరా? అని ప్రశ్నించారు.

### 29 సార్లు వెళ్లి ఒక్క హామీ అయినా నెరవేర్చాడా?

జగన్ ఐదేళ్లలో 29సార్లు ఢిల్లీ వెళ్లారు. వెళ్లినప్పుడల్లా ప్రజలు చకోర పక్షుల్లాగా ఎదురు చూశారు. ఢిల్లీ నుంచి నిధుల మూటలు మోసుకొస్తాడని, కోట్లాది రూపాయల రాయితీలు తెస్తాడని,ప్రజాసంక్షేమం కోసం పథకాలు మంజూరు చేయించుకుని వస్తాడని ఎదురు చూశారు. వారి ఎదురుచూపులు ఎదురుచూపులుగానే మిగిలిపోయాయి.పోలవరం పూర్తిచేయడానికి గ్యారంటీగా నిధులు తెస్తాడనుకున్నారు.ఉత్తచేతులతో వచ్చాడు. అమరావతి నిర్మాణం బ్రహ్మాండంగా జరుగుతుంది, తమ కష్టాలు తీరుతాయని జనం ఆశించారు.వారి ఆశలు నిరాశలయ్యాయి. ఢిల్లీ విభజన హామీలు నెరవేర్చుకుని వస్తాడనుకున్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ప్రధాని వద్ద సాగిలబడి తన కేసుల మాఫీ గురించి విన్నవించుకుని తిరిగి కారెక్కివిజయవాడ వచ్చేసేవాడు. ఎవరైనా రాజకీయ నాయకులు ఢిల్లీ పెద్దలను కలిస్తే ప్రెస్ మీట్ పెడతారు కానీ జగన్ అలా చేయడు. మీ కేసులు ప్రధాని వద్ద ప్రస్తా వించారు తప్ప మరొకటి లేదు. నన్ను జైలుకు వెళ్లకుండా కాపాడండి అని వేడుకోవడం తప్ప రాష్ట్ర ప్రజల గురించి ఏనాడైనా జగన్ అడిగారా? అడిగానని చెప్పే ధైర్యం మీకుందా? ఇన్నాళ్లా ప్రజల చెవుల్లో పూలు పెట్టారని వ్యాఖ్యానించారు.

### చంద్రబాబు రాష్ట్ర గౌరవాన్ని పెంచితే జగన్ ఏం చేశారు?

చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిశారు. ముఖ్యమైన మంత్రులను కూడా కలిశారు. స్వయంగా కేంద్ర మంత్రే చంద్రబాబు ఉన్న చోటికివచ్చారు.అదీ.. చంద్రబాబు ఢిల్లీలో పొందే గౌరవం. చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రెస్‌మీట్ పెడతారు.రాయితీలను వివరిస్తారు. రూ.2,800 కోట్ల నిధులను ఢిల్లీ నుంచి సాధించడం గొప్ప విషయం.పోలవరం ప్రాజెక్టుకు ఈ నిధులు ఇస్తామన్నారని చంద్రబాబు బాహాటంగా ప్రకటించారు. జగన్ ఇలా ఏనాడైనా ప్రకటించారా? ఇన్నాళ్లు తాను కోర్టుకు వెళ్లనవసరం లేదని, కేసుల విచారణ అంత



స్పీడుగా రాదులే అనే ధోరణితో ఉన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఆయన చేసిం దేమీలేదు. వరద బాధితుల సహాయార్థం రూ.15వేల కోట్లు ఇస్తామని ఢిల్లీలో చెప్పారు. మీరు వెళ్లినప్పుడు అలా చెప్పారా? విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కదల్చడానికి వీలులేదని చంద్ర బాబు ఢిల్లీ పెద్దలతో, ప్రధానితో చెప్పారు. మీరెప్పుడైనా ఇలా చెప్పారా? రాష్ట్రంలో 8జిల్లాలు వెనుకబడి పోయాయని, ఆ 8 జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కావాలని పట్టుబట్టి చంద్రబాబు తీసుకొచ్చారు. మీరెప్పుడైనా అలా తెచ్చారా? రాష్ట్ర అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో రాష్ట్ర గౌరవాన్ని విపరీతంగా పెంచిన ఘనాపాటి చంద్రబాబు. ప్రజల తరపున ముఖ్యమంత్రిగా ఢిల్లీలో మాట్లాడేవారు. జగన్ తన సొంత విషయాలు తప్పితే ప్రజల గురించి ఏనాడు మాట్లాడలేదు. జగన్ విభజన హామీల్లో ఒక్క హామీనైనా నెరవేర్చమని ఢిల్లీ పెద్దలను ఏనాడైనా అడిగారా? డిసెంబరులో విశాఖ రైల్వే జోన్ వస్తుందని సాక్షాత్తు రైల్వేమంత్రే చంద్రబాబుతో చెప్పారు. రాష్ట్ర ప్రజల కోసం ఇటు వంటివేమైనా జగన్ సాధించారా?

### మోదీకి మోకరిల్లడం వల్లే కోర్టుకు పోలేదు.. నిజం కాదా?

ఆనాడు వైసీపీ అఘాయిత్యాలను నిలదీసినందుకు రఘురామకృష్ణంరాజును హింసించి కక్ష సాధించుకున్నారు. మోదీ వద్ద సాగిలపడడం వల్లే ఒక్కరోజు కూడా కోర్టుకు వెళ్లలేదు. ఈ విషయం నిజం కాదని చెప్పగలరా? ముఖ్యమంత్రికి ఒక న్యాయం,మామూలు ముద్దాయిలకు ఒక న్యాయమా? ఎందుకిలా జరుగుతోంది? జగన్‌కే ఈ వెసులుబాటు ఎందుకు ఉంది? ఏ చట్టంలో ఇలా ఉందో న్యాయకోవిదులు చెప్పగలరా? పదవి పోయి నాలుగు నెల లైనా కోర్టుకు వెళ్లలేదు. అతని ఇష్టానుసారంగా నడుస్తోంది. చట్ట ప్రకారం అతనికి శిక్షపడాలి. సీబీఐ 11కేసులు, ఈడీ 5 కేసులు నమోదు చేసింది. అవి ఎప్పుడు పూర్తి అవుతాయి? 2012లో జగన్‌పై చార్జిషీట్లువేస్తే ఇంతవరకు విచారణకు హాజరు కాలేదు. గతంలో దేశ ప్రధాని ఇందిరాగాంధీ అంతటి వారినే అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఇతను వారికన్నా గొప్పవాడా? జగన్‌లో ఏమైనా ప్రత్యేకత ఉందా? ఈ ప్రత్యేకత అందరు ముద్దాయిలకు వర్తిస్తుందా? లేక జగన్‌కు ఒక్కడికేనా? జగన్ పేరులో, హోదాలో గొప్పతనమేమైనా ఉందా? భారతదేశ పౌరుడిగా నేను అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగా ఉంటే కోర్టులకు హాజరు కానవసరం లేదా? జగన్ తనకు శిక్షలు పడకుండా చూడండని ఢిల్లీ వెళ్లాడే తప్ప ప్రజల కోసం కాదు. ఐదేళ్లు సీఎంగా జగన్ కోర్టుల విచారణకు హాజరుకాలేదు. ఇప్పుడు ఎమ్మెల్యేగా మాత్రమే ఉన్నాడు. నాలుగు నెలలుగా కోర్టులకు ఎందుకు హాజరుకావడం లేదు.. మతలబు ఏంటి? విపత్తుల సమయంలో చంద్ర బాబు పోషించిన పాత్ర తీరును దేశ ప్రజలందరూ అభినందించారు. జగన్ సాక్షి పత్రికలో మాత్రం దగుల్బాజీ రాతలు రాయిస్తు న్నాడు. సాక్షి వార్తా పత్రిక కాదు.. ఒక రోత పత్రిక. అది వైసీపీకి కరపత్రంగా మారింది. అందులో సందేహమేమీ లేదు. సాక్షి లైసెన్స్‌ను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# టీడీపీ సానుభూతిపరులపై అక్రమ కేసులు, రౌడీషీట్లు

- పోలీస్ స్టేషన్‌ల చుట్టూ తిప్పుతూ వేధింపులు
- గత ప్రభుత్వ హయాంలో అరాచకాలు
- రీ సర్వే మొత్తం లోప భూయిష్టం
- వైసీపీ నేతల కబ్జాలో భూములు
- న్యాయం చేయాలంటూ టీడీపీ నేతలకు పలువురి వినతి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన నేతలు దేవినేని, పల్లె, వర్ల



అమరావతి(చైతన్యరథం): టీడీపీకి అనుకూలంగా ఉన్నానని కక్షగట్టి వైసీపీ పాలనలో తనపై అక్రమంగా రౌడీషీట్ పెట్టించి వారం వారం పోలీసు స్టేషన్‌కు పిలిచి ఇబ్బంది పెట్టారని, తనపై పెట్టిన అక్రమ రౌడీషీట్‌ను తొలగించి తన మానసిక వేదనను తొలగించాలని, లేదంటే తనకు చావే శరణ్యమని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం బయ్యవరం గ్రామానికి చెందిన పూజల కోటేశ్వరరావు టీడీపీ నేతల ముందు అవేదన వ్యక్తం చేశాడు. ఒక మహిళతో వైసీపీ నాయకులు తనపై అక్రమ కేసులు పెట్టించి పోలీసు స్టేషన్‌లకు తిప్పి దారుణంగా కొట్టారని, కోర్టుకు వెళితే అక్రమ కేసులని తేలడంతో వాటిని కొట్టేశారని తెలిపాడు. దీంతో ఒక సామాన్య రైతునైన తనపై రౌడీషీట్ పెట్టి ఇబ్బందులకు గురిచేశారని. తన కష్టాలను తొలగించాలని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలను కలిసి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు. మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పల్లె రఘునాథ్ రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య బాధితుడి నుంచి అర్జీ స్వీకరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, భరోసా కల్పించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన టీడీపీ నేతలు.. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలానికి చెందిన టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు అంచుల నరసింహరావు నేతలకు అర్జీ ఇస్తూ.. వైసీపీ పాలనలో మంత్రి అంబటి రాంబాబు అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలు చేసినందుకు తనపైనే కాకుండా, తన భార్య, కుమారుడిపైనా అక్రమకేసులు పెట్టారని వాపోయాడు. దాంతో అమెరికా వెళ్లాల్సిన తన కొడుకు భవిష్యత్ దెబ్బతిందని తెలిపాడు. ఛార్జ్‌షీట్ వేయని కేసులు తొలగించేందుకు సంతకాలు పెట్టకుండా పోలీసులు తిప్పుతున్నారని నేతల ముందు వాపోయాడు. తనకు న్యాయం చేయాలని కోరాడు.

టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉండి పార్టీ కోసం పనిచేసిన వారిని కాదని, తమ సొంత మండలంలో తమకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వైసీపీ వారితో కొత్త వర్గం ఏర్పాటు చేసుకుని, టీడీపీని రెండు వర్గాలుగా చీల్చి అటు పార్టీకి, ఇటు తమకు స్థానిక ఎమ్మెల్యే తీవ్ర అన్యాయం చేస్తున్నారని.. కావలి నియోజకవర్గం దగదర్తి మండలానికి చెందిన పలువురు టీడీపీ నేతలు గ్రీవెన్స్‌లో నేతల ముందు వాపోయారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పరిస్థితులను గమనించి పార్టీకోసం పని చేసిన వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే వల్ల తన భూమి 3 ఎకరాలు ఉండాల్సింది. 2.68 ఎకరాలుగా చూపిస్తోందని, అన్యాయంగా ఇతరుల పేరుమీదకు భూమిని ఎక్కించారని, తనకు న్యాయం చేయాలని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం భీమవరప్పాడు గ్రామానికి చెందిన లాకా జయప్రకాష్ గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేశాడు.

కడపజిల్లా కొండాపురం మండలం వెంకయ్య కాల్వ గ్రామంలోని హరిజనవాడలో ఉండే గుర్లోళ్ల సాయిశ్రీ తండ్రి విజ్ఞప్తి చేస్తూ.. తన బిడ్డ బీటెక్ లో 830కి పైగా మార్కులు సాధించి ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయిందని తెలిపాడు. తన భార్యకు ఆరోగ్యం బాగాలేకపోవటంతో కరోనా సమయంలో పడిన విద్యాదీవెన డబ్బులు ఆమె వైద్యఖర్చుల కోసం వాడుకోవడం వలన చదువు ముగిసినా కూతురు ఫీజు కట్టలేకపోయానని పేర్కొన్నాడు. దాంతో ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీలో ఉన్న తన కూతురు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో తన కూతురుకు వచ్చిన ఉద్యోగ అవకాశం దూరం అయిందని, దయ చేసి తన కూతురికి సర్టిఫికెట్లు ఇప్పించి న్యాయం చేయాలని నేతల ముందు కన్నీటిపర్యంతం అయ్యాడు. అర్జీ తీసుకున్న టీడీపీ నేతలు వెంటనే ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌తో మాట్లాడారు. సమస్య పరిష్కరించి విద్యార్థిని సాయిశ్రీకి సాయం చేయాలని కోరారు.

బాపట్ల జిల్లా చుండూరు మండలం దుండిపాలెం గ్రామానికి చెందిన శివబ్రహ్మేశ్వరి అర్జీ ఇస్తూ.. తన పాపకు రెండు కిడ్నీలు పనిచేయడంలేదని, కూలీ నాలి చేసుకుని బతికే తమకు పాప కిడ్నీ ఆపరేషన్‌కు రూ. 10 లక్షలు ఖర్చు పెట్టే స్తోమత లేదని తెలిపారు. గత ప్రభుత్వంలో పాప ఆరోగ్యం కోసం ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని, కిడ్నీ ఆపరేషన్ వెంటనే చేయకుంటే పాప ప్రాణాలకు ముప్పు ఉందని, దాంతో పాప అమ్మమ్మ కిడ్నీ ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, ఆపరేషన్‌కు సాయం చేసి ఆదుకోవాలని నేతల ముందు వాపోయారు.

తన అన్న, వదిన ఇద్దరూ కరోనా సమయంలో మృత్యువాత పడ్డారని, వారికి మూగ,చెవుడు కలిగిన 15 సంవత్సరాల పాప ఉందని, తన అన్నవదినెల నుండి పాపకు రావాల్సిన భూమిని రమణారెడ్డి అనే వ్యక్తి అక్రమించి ఇబ్బంది పెడుతున్నాడని, పాపకు ఆ కొద్దిపాటి స్థలమే ఆస్తి అని అక్రమణదారుడి నుండి భూమిని విడిపించి పాపకు న్యాయం చేయాలని నెల్లూరు జిల్లా ఇందుకూరిపేట మండలం జెజె పేట గ్రామానికి చెందిన పీలం రవీంద్ర వేడుకున్నాడు.

ప్రభుత్వ పాఠశాలల్లో నియమించబోయే కంప్యూటర్ ఆపరేటర్లు, కంప్యూటర్ టీచర్స్ పోస్టులకు.. వయస్సుతో సంబంధం లేకుండా గతంలో పనిచేసిన కంప్యూటర్ ఉపాధ్యాయులమైన తమకు విద్యార్హతను బట్టి ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని కంప్యూటర్ టీచర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంటి శేఖర్, తదితరులు నేతలకు అభ్యర్థించారు.

గుంటూరులోని విద్యుత్ సర్కిల్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి విడతల వారీగా తన దగ్గర నుండి రూ. 6,50,000 ల నగదు తీసుకుని తనను మంద కిషోర్ అనే వ్యక్తి మోసం చేశాడని, అతడిపై చర్యలు తీసుకుని తన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని ఒక బాధితుడు వేడుకున్నాడు.

ఇసుక కొరత, నిర్మాణ వ్యయం, పెట్టుబడులు పెరిగి ఇబ్బందులు పడుతున్న సమయంలో.. పూర్వం టీడీఆర్ బాండ్లు కొన్నవారికి న్యాయం చేసి.. నిర్మాణ అనుమతులను సులభతరం చేసి నిర్మాణ రంగం ఊపందుకునేలా చూడాలని సివిల్ ఇంజనీర్ ఆదర్శ్ విజ్ఞప్తి చేశాడు.

గత ప్రభుత్వం రీ సర్వే పేరిటన 8.11 సెంట్లు ఉండాల్సిన తన భూమిని 7.70 సెంట్లుగా మార్చి పాస్ పుస్తకాలు తీసుకోమంటున్నారని.. దానికి తాము అంగీకరించలేదని.. దయచేసి భూమిని 8.11 సెంట్లుగా చూపించి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని విజయవాడకు చెందిన డాక్టర్ సాయి ప్రమోద్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.

నిర్మాణం పూర్తి చేసి ఇల్లు స్వాధీనం చేస్తామని నమ్మించి తన వద్దనుండి రూ. 45 లక్షలు తీసుకుని ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం పూర్తి చేయకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తున్నారని, ఆఫీసుకు వెళ్లి అడిగితే కుంటి సాకులు చెబుతున్నారని తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పీవీ కాలనీకి చెందిన అడుసుమిల్లి గోపాలకృష్ణ కుమార్ అనే వ్యక్తి విజయవాడకు చెందిన మాదినేని కోటేశ్వరరావుపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

ధర్మవరానికి చెందిన రంగం ఆంజనేయులు విజ్ఞప్తి చేస్తూ.. చేనేత మగ్గాలు నేస్తూ..వ్యాపారం చేస్తున్న తన నుండి విజయవాడ కృష్ణలంకలో ఉండే కె. సీత, ఆమె కొడుకు నరేంద్రలు రూ. 24.70.000 ల విలువైన పట్టు చీరలు తీసుకుని నగదు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, నగదు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

రికార్డులు తారుమారు చేసి వైసీపీ నేతలు మద్దాల సుబ్బారావు, అతని కుమారుడు నాగేశ్వరరావుల అనుచరులు తన పొలాన్ని కబ్జాచేసి పొలంలోకి వెళ్లనివ్వడం లేదని.. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోలేదని..తమకు న్యాయం చేసి ఆదుకోవాలని నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన మాదాల పెంచలయ్య విజ్ఞప్తి చేశాడు.

పింఛన్‌లు, సీఎంఆర్ఎఫ్ సాయం, ఆర్థిక సాయం, వరద సాయం కోసం, ఇంకా పలు సమస్యలపై వచ్చిన ప్రజలు గ్రీవెన్స్‌లో నేతలను కలిసి అర్జీలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.







# వరద సాయంపై దుష్ప్రచారమా...
# సిగ్గుందా జగన్‌రెడ్డి?

- రూ.203.3 కోట్లు ఖర్చు చేస్తే రూ.534 కోట్లు మింగేశామని రోత రాతలా?
- భోజన ప్యాకెట్లకు రూ.54.5 కోట్లయితే రూ.368 కోట్లని ప్రచారం చేస్తారా?
- మంచినీళ్ల బాటిళ్లకు రూ.11.22 కోట్లు ఖర్చయితే రూ.26 కోట్లు అంటారా?
- శానిటేషన్‌లో రూ.18 కోట్లు ఖర్చయితే రూ.51 కోట్లు అని చెప్పడం సిగ్గుచేటు
- మీ ప్రభుత్వంలో ఎగ్ పఫ్‌ల పేరుతో రూ.3.5 కోట్లు మింగేసింది నిజం కాదా?
- సర్వే రాళ్లపై బొమ్మకు రూ.700 కోట్లు, రంగులకు రూ.3 వేల కోట్లు సిగ్గుందా?
- సొంత పత్రిక ప్రకటనలకు రూ.500 కోట్లు దుర్వినియోగం చేయటం నీచం
- రూ.5 వేల కోట్లు విలాసాలకు, ప్రచార పిచ్చికి దుబారా చేసి భ్రష్టు పటించారు
- ఒక్క వాటర్ బాటిల్ ఇవ్వని జగన్‌రెడ్డి నేడు ఏ మొఖం పెట్టుకుని ప్రశ్నిస్తున్నాడు
- వరద బాధితులకు కోటి సాయం ప్రకటించి ఇవ్వని నీచమైన చరిత్ర నీదికాదా?
- తాడేపల్లి ప్యాలెస్‌లో వరద సాయం పేరుతో అందినంత దండుకోలేదా?
- చిన్నపిల్లల కిడ్డీ బ్యాంకులను వదలకుండా దోచుకున్నది వాస్తవం కాదా?
- నేడు ప్రతి ఇంటికి రూ.25 వేలు ఇస్తే...
  నీ హయాంలో రూ.2 వేలే ఇచ్చారు
- ఊరికో ప్యాలెస్ ఉన్న నీ చరిత్ర ఎక్కడ.. చంద్రబాబు చరిత్ర ఎక్కడ?
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజం




మంగళగిరి(చైతన్యరథం): వరద సాయంపై జగన్ ముఠా, రోత పత్రిక విషప్రచారంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వైసీపీ నేతల తప్పుడు ప్రచారంపై మండిపడ్డారు. వరదల్లో రేయింబవళ్లు బాధితులకు అండగా ఉండి ఏ విధంగా కష్టప డ్డారో ప్రపంచంమొత్తం చూసింది..దటీజ్ చంద్రబాబు. ప్రజలు కష్టాల్లో ఉంటే ఆయనకు కంటి మీద నిద్ర ఉండదు. కష్టాల్లో ఉన్న లక్షల మందికి అన్ని రకాలుగా భోజనం, మంచి నీళ్లు, పాలు, పండ్లు, నిత్యావసరాలు అందించి వారు కోలుకునే దాకా శ్రమించారు. కానీ గత ఐదేళ్లలో ప్రజలు కష్టాల్లో ఉంటే తాడేపల్లి కొంప దాటి ఎన్నడూ బయటకు రాని జగన్‌రెడ్డి గాల్లోనే పర్యటిస్తూ చక్కర్లు కొట్టారు. నేడు రోత పత్రికలో నీచమైన రాతల తో నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు రాయిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## వరద బాధితులకు ఏం చేశావ్?

వరద బాధితులకు సొంతంగా వారు ఒక్క వాటర్ బాటిల్ కూడా ఇవ్వని జగన్‌రెడ్డి మీడియా ముందు షో చేసి వెళ్లాడు. వైసీపీ నాయకులు ఎవరైనా బాధితుల ఇంటికి వెళ్లి సాయంచేశారా? అని ప్రశ్నించారు. గతం లో చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నా ఆ రోజున చార్ థామ్ యాత్రలో చిక్కుకుపోయిన వారిని క్షేమంగా ఇంటికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. గోదా వరి వరద లొచ్చినప్పుడు జగన్‌రెడ్డి ఏమైనా వరదల్లో తిరగలేదు.. కానీ చంద్రబాబు స్వయంగా వెళ్లారు. అన్నమయ్య ప్రాజెక్టు కట్టు తెగినప్పుడు జగన్‌రెడ్డి పట్టించుకోలేదు.. అందరికంటే ముందుగా వెళ్లింది చంద్రబాబే. సాయమందించింది ఎన్టీఆర్ ట్రస్టు. చంద్రబాబు అలా అన్ని రకాలుగా ముందున్నారు. ఏ సాయం చేయకపోగా జగన్‌రెడ్డి చేసిన వాళ్లపై విషపు రాతలు రాయిస్తూ దుష్ప్రచారానికి తెగబడ్డాడు. వాస్తవాలు ప్రజలకు తెలియజేయడానికి మీడియా ముందుకు వచ్చాం. ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టింది.. ఎంతసాయం చేసింది అంకెలతో చెబుతున్నాం.

## రూ.534 కోట్లు బొక్కేశారని సిగ్గులేని రాతలా?

నష్టపోయిన కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ద్వారా ఖర్చు చేసిన మొత్తం వరద సాయం విలువ రూ.139.75 కోట్లు. దీనికి సివిల్ సప్లయిస్ వారు అదనంగా రూ.63.60 కోట్ల విలువైన బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. మొత్తంగా కలిపి రాష్ట్ర ప్రభుత్వం రూ. 203.3 కోట్లు(రూ.139.75 కోట్లు, రూ.63.60 కోట్లు) వరదసాయంగా ఖర్చు చేయడం జరిగింది. కానీ రోత పత్రికలో మాత్రం రూ.534 కోట్లు బొక్కేశారంటూ విష ప్రచారం చేశారు. ఫుడ్ ప్యాకెట్ల కోసం రూ.57.45 కోట్లు ఖర్చు చేసింది. ఒక్కొక్క ప్యాకెట్‌కు రూ.50 చొప్పున 1,14,90,410 ప్యాకెట్లకు ప్రభుత్వం చెల్లించింది. అయితే తప్పుడు పత్రిక సాక్షిలో రూ.368 కోట్లు అని రోత రాతలు రాశారు.

తాగునీటి బాటిళ్ల కోసం 500 ఎంఎల్ బాటిల్స్ 80 లక్షలు సరఫరా చేశాం.. ఒక్కొక్క బాటిల్ రూ.7 చొప్పున రూ.5.60 కోట్లు ఖర్చు పెట్టారు. లీటర్ వాటర్ బాటిళ్లు మొత్తం 43,25,796 పంపిణీ చేయగా ఒక్కొక్క వాటర్ బాటిల్ ఖర్చు రూ.13లు చొప్పున రూ.5.62 కోట్లు ఖర్చయింది. 500 ఎంఎల్, లీటర్ వాటర్ బాటిళ్లకు ఖర్చు పెట్టింది రూ.11.22 కోట్లయితే..నీలి మీడియాలో రూ.26 కోట్లు మింగేశారంటూ రాశారు. అలాగే శానిటేషన్‌కు అసలు ఖర్చు చేసింది రూ.18.34 కోట్లు అయితే రూ.51 కోట్లు దోచేశారని విష ప్రచారం చేయడం సిగ్గుచేటు. అగ్గిపెట్టెలకు, కొవ్వొత్తులకు నయా పైసా ఖర్చు చేయలేదు. కానీ రూ.23 కోట్లు అవినీతి చేశారని రోత పత్రిక, జగన్‌రెడ్డి ముఠా దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు.

## డ్రోన్లతో సాయం దేశ చరిత్రలో ఎక్కడైనా చూశారా?

దేశ చరిత్రలో డ్రోన్ల సాయంతో వరద సాయం అందించడం ఎక్కడైనా చూశామా? సీఎం మొట్టమొదటిసారి డ్రోన్లు ఉపయోగించి 1,23,751 ప్యాకెట్లు (బిస్కెట్లు, వాటర్, మిల్క్) పంపిణీ చేశాం. ఇళ్లలో సామగ్రి నష్టపోయిన ప్రజలకు అర్బన్ కంపెనీలతో జత కట్టి ఉచిత సర్వీసు అందించారు. మీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నీటమునిగిన ఇళ్లకు సుమారుగా రూ.2 వేల నుంచి రూ.4 వేలు ఇచ్చి మమ అనిపించావు. అదే చంద్రబాబు ప్రభుత్వం నీట మునిగిన ఇళ్లకు రూ.25 వేలు..నువ్వు ఇచ్చిన దాని కంటే ఐదారు రెట్లు అదనంగా ఇచ్చా రు. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో కందిపప్పు ఇలా ఆరు రకాల నిత్యావసరాలు ఇచ్చారు. మీ లాగా నాలుగు బంగాళదుంపలు, నాలుగు టామోటాలు కాదు. అదేవిధంగా ఎంఎస్‌ఎంఈలకు రూ.50 వేల నుంచి రూ.లక్ష ఇచ్చాం.. నువ్వు పైసా కూడా ఇవ్వలేదు.

చేనేతలకు రూ.10 వేలు మీరు ఇస్తే... మా ప్రభుత్వం రూ.25 వేలు ఇచ్చింది. తోపుడు బండ్లకు నువ్వు ఎటువంటి పరిహారం ఇవ్వలేదు.. మేము కొత్త వాటిని ఇచ్చాం. దెబ్బతిన్న ప్రతి ద్విచక్ర వాహనానికి కూడా రూ.3 వేలు, ఆటోలకు రూ.10 వేలు ఇచ్చాం.. నువ్వు ఒక పైసా ఇచ్చావా? ఈ విధంగా చూస్తే నువ్వు చేసిన దానికి చంద్రబాబు 10 రెట్లు ఎక్కువ చేస్తున్నారు. అందుకే ప్రజలు ఇంటికి పిలిచి మరి ధన్యవాదాలు తెలుపుతున్నారని వ్యాఖ్యానించారు.

## ఎగ పఫ్‌లకే రూ.3.5 కోట్లు మింగేశారు

జగన్‌రెడ్డీ.. మీ ప్రభుత్వంలో ఎగ్ పఫ్‌లకు రూ.3.5 కోట్లు మింగావు. సచివాలయాలకు, బిల్డింగ్‌లకు రంగులు అంటూ రూ.3 వేల కోట్లు, సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మలంటూ రూ.700 కోట్లు, రుషికొండపై ప్యాలెస్‌లో టబ్బులకు, కమోడ్లకు రూ.600 కోట్లు, నీ రోత పత్రికలో ప్రకటనలకు రూ.500 కోట్లు, ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు పాస్ పుస్తకాలపై మీ బొమ్మలు వేసుకోవడానికి రూ.13 కోట్లు, తాడేపల్లిలో నీ లగ్జరీ కోసం రూ.15 కోట్లు, మద్యం షాపులో ఎలుకలు పట్టడానికి కోటిన్నర, జగన్‌రెడ్డి వ్యక్తిగత పర్యటనలు, విలాసాలకు ఇలా మొత్తం ఖర్చు రూ.4,878 కోట్లు ఖర్చు పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు.

ఈ రోజు మేం నిజాయితీగా పారదర్శకంగా మంచి చేస్తుంటే మాపై తప్పుడు రాతలు రాయిస్తూ నిందలు వేస్తారా? అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే ప్రయత్నం చేస్తావా అంటూ నిలదీశారు.

## వరద సాయం అంటూ వసూళ్లు చేసి మింగుతుంది నువ్వేగా

ఎప్పుడైనా ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వెళ్లావా నువ్వు.. నీ చేతితో ఏమైనా పరిహారం అందించావా? మొన్న వరదలప్పుడు జగన్‌రెడ్డి కోటి సాయం ప్రకటించి కనీసం వెయ్యి రూపాయలన్నా ఇచ్చారా?

వేల కోట్లు దిగమింగి ఊరుకో ప్యాలెస్ కట్టుకున్న నువ్వు కోటి రూపాయలు వ్యక్తిగతంగా కాకుండా పార్టీ తరపున ఇస్తానన్నావ్.. మళ్లీ తాడేపల్లిలో చెక్కులు తీసుకున్నావు..వచ్చిన డబ్బంతా ఏమి చేస్తున్నావు? అని ప్రశ్నించారు. వరద సాయం పేరుతో కూడా వసూళ్లు చేస్తున్నావు. చిన్న పిల్లల కిడ్డీ బ్యాంకు కూడా వదలట్లేదని ధ్వజమెత్తారు.

చంద్రబాబు చెంతకు వచ్చిన ప్రతి రూపాయి ప్రతిరోజూ పత్రికలకు ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం. నువ్వు ఏమి చేస్తున్నావ్ జగన్‌రెడ్డి? తమరు ప్రకటించిన కోటి రూపాయలకే దిక్కు లేదు..

మళ్లీ కలెక్షన్ కింగ్‌లాగా కలెక్షన్లు మొదలు పెట్టావు. దీనిని బట్టి నువ్వు వరద సాయం పేరుతో ఇంకా మింగుతున్నావ్ అని అర్థమవుతుందన్నారు.

## ఏమీ చేయని మీకు అడిగే హక్కు ఎక్కడిది?

నిత్యావసరాలు కాకుండా 139.75 కోట్లు ఖర్చు పెడితే దానికి తప్పుడు రాతలా..? రేషన్ సరుకులు కోసం రూ.63 కోట్లు ఖర్చు చేశాం. అన్ని కలిపి కూడా రూ.203.3 కోట్లు అయితే.. రూ.536 కోట్లు మింగేశారని రాతలు రాయించావు. మనం కొంత చేసి అడిగితే న్యాయం..వాటర్ ప్యాకెట్ కూడా ఇవ్వలేని మీకు అడిగే హక్కు ఎక్కడిది? ఊరికొక ప్యాలెస్ కట్టుకుని స్పెషల్ ఫ్లైట్లలో తిరుగుతున్న మీరు పేదవాడు కష్టాల్లో ఉంటే ఒక రూపాయి ఖర్చు పెట్టలేరా? ఎన్టీఆర్ పేరుతో ఆయన బిడ్డలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. నువ్వు నీ తండ్రి పేరు మీద ఒక్క రూపాయి అయినా ఖర్చు చేసి ఎలాంటి సేవ కార్యక్రమాలు చేసిన దాఖలాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. రోత పత్రిక పిచ్చ రాతలు.. జగన్ రెడ్డి ముఠా చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. 11 సీట్లు ఇచ్చినా బుద్ధి తెచ్చుకోని జగన్‌రెడ్డి.. ఇప్పటికైనా వరద బాధితుల కోసం ప్రకటించిన కోటి రూపాయలు అందజేసేలా చూడాలని డిమాండ్ చేశారు.

# వృక్ష ప్రసాదం యోచన భేష్



- షాయాజీ షిండే ఆలోచనను స్వాగతిస్తున్నా
- రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో అమలుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తా
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడి
- క్యాంపు కార్యాలయంలో పవన్‌తో షాయాజీ షిండే భేటీ

అమరావతి(చైతన్యరథం): ఆలయాల్లో భక్తులకు ప్రసాదంతోపాటు ఒక మొక్క కూడా ఇస్తే పచ్చదనాన్ని పెంపొందించవచ్చునని ప్రముఖ నటుడు షాయాజీ షిండే చేసిన సూచనను స్వాగతిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది అభినందనీయమైన అలోచన అన్నారు. షాయాజీ షిండే సూచన అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తామని చెప్పారు. మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌తో షాయాజీ షిండే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తన ఆలోచనలు పంచుకున్నారు.

ఈ విధంగా వృక్ష ప్రసాద్ యోజనను మహారాష్ట్రలో మూడు ప్రముఖ అలయాల్లో అమలు చేస్తున్నారని షిండే తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలు, వాటి విశిష్టత గురించి మరాఠీలో రాసుకున్న కవితను పవన్ కళ్యాణ్‌కి చదివి వినిపించారు. ఆ కవితను పవన్ కళ్యాణ్ ప్రశంసిస్తూ ఆ మరాఠీ కవితను తెలుగులో అనువదించి చెప్పడం విశేషం.

ఈ సందర్భంగా షాయాజీ షిండే మాట్లాడుతూ మనిషి మనుగడ ప్రకృతితో ముడిపడి ఉందన్నారు. ప్రపంచంలో ఏ మత ధర్మం అయినా ప్రకృతిని సంరక్షించుకుంటేనే భవిష్యత్తు అని బోధిస్తోంది. వచ్చే తరాలకు సుందరమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాలంటే నేటి తరానికి చిన్ననాటి నుంచే మొక్కల విశిష్టతను తెలపాల్సిన అవసరం ఉంది. దీని కోసం ఆలయాలకు పూజల నిమిత్తం వచ్చే భక్తులకు ప్రసాదంతోపాటు మొక్కలను అందించి వాటిని పెంచేలా ప్రోత్సహించాలి. ఈ ఆలోచన నాకు ఎప్పటి నుంచో ఉంది. మహారాష్ట్రలో సిద్ధి వినాయక ఆలయం, దగదుశేఠ్ గణపతి ఆలయం, మహాలక్ష్మి ఆలయాల్లో వృక్ష ప్రసాద్ యోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. విరివిగా మొక్కలను నాటడం నా జీవన అలవాట్లలో భాగం అయ్యింది. నా తల్లి కన్ను మూసినప్పుడు ఆమె బరువుకు సరితూగే విత్తనాలను చాలా ప్రాంతాల్లో నాటాను. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్‌తో పంచుకున్నారు. దేవాలయాలకు వెళ్లే భక్తులకు ప్రసాదాలతోపాటు మొక్కలను దేవుడు ఇచ్చిన బహుమతిగా అందిస్తే వాటిని నాటడం, సంరక్షించడం దైవ కార్యంగా భావిస్తారు. ఆధ్యాత్మికతకు పర్యావరణ శక్తి కలిస్తే భావి తరాలకు మేలు కలుగుతుందని షిండే అన్నారు.

# సమష్టి కృషితో స్వర్ణాంధ్ర సాధిద్దాం

- మానవ వనరుల సద్వినియోగంతోనే అభివృద్ధి
- అధికారులు బాధ్యతతో పనిచేయాలి
- ప్రపంచంతో పోటీకి విద్యారంగం కీలకం
- విజన్ స్వర్ణాంధ్ర - 2047 సమావేశంలో మంత్రి గొట్టిపాటి



బాపట్ల (చైతన్యరథం): సీఎం చంద్రబాబు మార్గనిర్దేశంలో 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా అందరం కలిసి కట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు ఇచ్చారు. బాపట్లలోని జిల్లా కలెక్టర్ కార్యా లయంలో మంగళవారం నిర్వహించిన 'విజన్ స్వర్ణాంధ్ర - 2047' సమావేశంలో బాపట్ల జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి గొట్టి పాటి మాట్లాడుతూ...2047 నాటికి ప్రపం చంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను నిలపడానికి కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు వెళుతోందని మంత్రి రవికుమార్ చెప్పారు. అందులో భాగంగా స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. అధికారులు బాధ్యతతో శ్రమిస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగల మన్నారు. పెద్దసంఖ్యలో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంద న్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో బకింగ్ హామ్ కెనాల్ అభివృద్ధి చేసుకోగలిగితే బోట్ల ద్వారా రవాణా పెరిగి, ఆదాయ వనరుగా మారుతుందన్నారు. తద్వారా కాలుష్యాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించ వచ్చన్నారు. 13వ శతాబ్దం నాటి మోటుపల్లి ఓడరేవును పునఃనిర్మించడానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రతి గ్రామానికి తాగునీరు అందాలి, అందరికీ మరుగుదొడ్లు ఉంటేనే స్వచ్ఛత సాధ్యమవుతుందని సూచించారు. విద్యతోనే ప్రజల్లో అంతరాల అడ్డు నూరు శాతం తొలగిపోతుందన్నారు. విద్యా రంగంలో పాఠ్యాంశాలు మారాలి, అభివృద్ధికి తగినట్టుగా విద్యా విధానంలో మార్పులు జరగాలని సూచించారు. ప్రపంచస్థాయిలో పోటీపడేలా యువత అభివృద్ధి చెందాలంటే విద్యారంగం కీలకమన్నారు.

బాపట్ల జిల్లాలో వ్యవసాయ, ఆక్వా రంగాల్లో ఉత్పత్తులు గణనీయంగా పెరిగేలా ప్రణాళికలు రచించడం అభినందనీయమని మంత్రి రవికుమార్ అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో చివరి ఎకరా వరకు నీరు అందిస్తే ఉత్పత్తులు మరింత పెరుగుతాయన్నారు. సాంకేతిక ఆధునీకరణలను వ్యవసాయ రంగంలోకి తెస్తే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ సమస్య తీరుతుందని, ఉపాధి, ఆదాయ వనరులు పెరుగుతాయన్నారు. బీచ్‌ల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. దీంతో వారానికి 2000 నుంచి 10000 మంది పర్యాటకులు వస్తారన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణ చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గం నుండి వచ్చిన పలు గ్రామాల ప్రజల వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.

బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ హైవే పరిధిలో భూములు కోల్పోయిన కొటికలపూడి, జాగర్లమూడివారి పాలెం గ్రామాల రైతులకు నష్టపరిహారం అందించడంలో జాప్యం జరిగిందని యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందేలా చూడాలని సూచించారు.

అదేవిధంగా నామ్ రోడ్డు పరిధిలోని చక్రాయపాలెం, గోపాలపురం, ఏల్చూరు గ్రామాలలో రోడ్డు నిర్మాణం కోసం భూమి కోల్పోయిన రైతులకు సరైన ధర అందేలా నామ్ హైవే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చొరవ చూపాలన్నారు.

కొరిశపాడు మండలం తిమ్మన పాలెం గ్రామ పరిధిలోని జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన ఎస్సీ కాలనీవాసుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

16వ నెంబర్ జాతీయ రహదారి పరిధిలోని జాగర్లమూడి వారి పాలెం, భగవాన్ రాజుపాలెం, గ్రామాలలో ఇరువైపులా మరుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలన్నారు.

రాష్ట్రంలో డీఏపీ సహా ఇతర ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నా, కొంతమంది డీలర్లు కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా రైతులపై మోయలేని భారం పడుతుందని,అధికారులు నకిలీ విత్తనాలు , ఎరువుల పట్ల విస్తృత తనిఖీలు చేపట్టాలన్నారు.

సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం గ్రామంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రాయితీపై పరికరాలు అందించాలన్నారు.

# వరదల్లో ప్రజలు అల్లాడితే ఏసీగదిలో కూర్చున్న వ్యక్తి జగన్

- అలాంటి వ్యక్తి చంద్రబాబుపై విమర్శలు చేయడమా?
- కుట్ర, కుళ్లు రాజకీయాలు మానుకో జగన్ అంటూ ఫైర్ అయిన బుద్దా వెంకన్న

విజయవాడ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... వరదల సమయంలో చంద్రబాబు ప్రజలను ఆదుకున్న తీరు దేశానికే ఆదర్శమని కొనియాడారు. ఇంటింటికీ ఆహారం, మంచినీరు, అందించారన్నారు. ప్రజలు అందరూ చంద్రబాబు వల్లే నేడు ఈ వరదల నుంచి బయటపడ్డామని గొప్పగా చెప్పారని.. ఇటువంటి వాటిని చూసి వైసీపీ నేతలు భరించలేకపోతున్నారని అన్నారు. వరదలను అడ్డం పెట్టుకుని దోపిడీ చేశారని అనడానికి సిగ్గు ఉండాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలు ప్రచారం చేసే అడ్రెస్ లేకుండా పోయారన్నారు. మళ్లీ చేస్తే.. వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దమ్ముంటే వరదల్లో అవినీతి జరిగిందని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. అవినీతికి ఆస్కారం లేకుండా కూటమి ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందన్నారు. "వరదల్లో ప్రజలు అల్లాడితే ఏసీ గదిలో కూర్చున్న వ్యక్తి జగన్.. ఏనాడైనా బురదలో అడుగు పెట్టి ప్రజలను కలిశావా. నువ్వా పేద ప్రజల కోసం మాట్లాడేది. వరద బాధితులకు నువ్వెంత సహాయం చేశావు. కోటి రూపాయలు ప్రకటించిన జగన్ ఎవరికి ఖర్చు పెట్టారు. సిగ్గు, శరం లేకుండా అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేస్తావా" తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విపత్తు ఎప్పుడు వచ్చినా నేనున్నా అని ప్రజలతో ఉండే సీఎం చంద్రబాబు అని అన్నారు. ప్రజాధనాన్ని దోచుకున్న జగన్ కూడా నీతులు వల్లిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు.

అబద్దాలు చెప్పడానికి కూడా అర్థం లేదా వైసీపీకి అంటూ మండిపడ్డారు. రాష్ట్రాన్ని నాశనం చేయాలనే కుట్రలను తిప్పి కొడతామన్నారు. జగన్‌కు సిగ్గుంటే ఇప్పుడు అయినా మనసు మార్చుకోవాలన్నారు. 151 స్థానాల నుంచి 11 స్థానాలకు ప్రజలు జగన్‌ను పరిమితం చేశారని.. ఇలాంటి కుట్రలు చేస్తే ఒక్క స్థానం కూడా ఉండదని హెచ్చరించారు. పిచ్చి పిచ్చి వాగుడు వాగితే ప్రజలే తరిమి కొడతారన్నారు. జగన్ ప్రజలకు సేవ చేయడం అలవాటుచేసుకో.. కుట్ర, కుళ్లు రాజకీయాలు మానుకో జగన్ అంటూ టీడీపీ నేత బుద్దా వెంకన్న హితవు పలికారు.



## స్వామివారి గరుడసేవ..

# తిరుమల కిటకిట



- ఉదయానికే గ్యాలరీల్లో 2 లక్షల మంది
- మొత్తం 3.5 లక్షల మంది వచ్చారని అంచనా
- తెల్లవారుజాము 5 గంటల నుండి భక్తులకు అన్నప్రసాదాలు
- భక్తుల సేవలో దాదాపు 1500 మంది శ్రీవారి సేవకుల
- గ్యాలరీలలో ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈఓ, అదనపు ఈవో



తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామివారి గరుడ వాహన సేవ తిలకిం చేందుకు భక్తులు పోటెత్తారు. లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులతో తిరుమల గిరులు కిటకిటలాడాయి. మంగళ వారం రాత్రి జరిగిన గరుడ వాహన సేవను తిలకిం చేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు గ్యాలరీల్లో వేచి ఉన్నారు. ఉదయానికల్లా నాలుగు మాడ వీధుల్లోని 200కు పైగా గ్యాలరీలన్నీ భక్తులతో నిండిపోయాయి. గ్యాలరీల నుంచి 2 లక్షల మంది వరకు గరుడ సేవను వీక్షించే అవకాశం ఉంది. గరుడసేవ తిలకించేందుకు మొత్తమ్మీద సుమారు 3.5లక్షల మంది భక్తులు తిరుమ లకు వచ్చినట్లు అంచనా. సాయంత్రం 6.30 గంటల కు ప్రారంభమయిన గరుడ వాహన సేవ అర్ధరాత్రి వరకు కొనసాగింది.

కాగా గ్యాలరీల్లోని భక్తులకు ఉదయం 5 గంటలకే అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని టీటీడీ ప్రారంభిం చింది. ఉదయం 5 నుండి 6 గంటల మధ్య పాలు, కాఫీ, ఉదయం 6.30 నుండి 8 గంటల మధ్య ఉప్మా, పొంగలి పంపిణీ చేశారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉదయం 10 గంటలకు సాంబార్ అన్నం, టమాటా అన్నం, స్వీట్ పొంగల్ అందించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి దాదాపు 3 గంటల వరకు భక్తులకు రెండు లక్షలకు పైగా పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. సాయంత్రం సుండల్, కాఫీ, పాలు పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటల వరకు వెజిటబుల్ కిచిడీ పంపిణీ చేశారు.

అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మంతో కలిసి టీటీడీ ఈవో జె.శ్యామలరావు గ్యాలరీలను పరిశీలించి భక్తులకు అందజేస్తున్న అన్న ప్రసాదాలు, తాగునీరు, మరుగుదొడ్లు ఇతర సౌకర్యాల పై అడిగి తెలుసుకున్నారు. టీటీడీ అందిస్తున్న సేవలపై భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీటీడీ ఈవో మాట్లాడుతూ, గరుడ సేవను చూడటానికి తిరుమల నాలుగు మాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయా లను స్వయంగా పరిశీలించినట్టు తెలిపారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తు లకు అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు లాంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.తాను చాలా మందితో మాట్లాడానని, అందరూ టీటీడీ ఏర్పా ట్లపై సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. భక్తులకు చిన్న ఇబ్బంది కూడా కలుగకుండా అధికా రులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని వివరించారు.



### శ్రీవారి సేవకులకు ప్రశంసలు

నాలుగు మాడ వీధుల్లో వేచి ఉన్న భక్తులకు తెల్లవారుజాము నుంచి అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల నిస్వార్థసేవలను టీటీడీ ఈవో కొనియాడారు. దాదాపు 1500 మంది శ్రీవారి సేవకులు ఆహారపొట్లాల ప్యాకింగ్, గ్యాలరీల్లో అన్నప్రసాదాల వితరణ, ఆరోగ్య శాఖ అధ్వర్యంలో తాగునీటి పంపిణీ తదితర సేవలందించారు.





# పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

◆ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టీకరణ
◆పారిశుద్ధ్య పనుల పరిశీలన
◆ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ఎన్డీయే కూటమి నేతలకు దిశా నిర్దేశం
◆గంజాయిని అరికడతామని వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): మీతో నేను - మీ వెంటే నేను కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజవకర్గం 29వ డివిజన్‌లో నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పర్యటించారు. ఈ సందర్భంగా చేపట్టిన స్పెషల్ శానిటరీ డ్రైవ్‌ను ఆమె పరిశీలించారు. నల్లకుంట, భవానీపురం, ఇస్కాన్ టెంపుల్ ప్రాంతం, శ్రీరామ్ నగర్ ప్రాంతాల్లో స్పెషల్ సానిటరీ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో సుమారు 40 మందికి పైగా మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గల్లా మాధవి స్వయంగా డివిజన్ మొత్తం పర్యటించి, సానిటరీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా గుర్తించి, మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ఉన్న మురుగునీరు, పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు అవగహన కల్పించారు. పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆహ్లాద, ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమన్నారు. చెత్త మరియు డ్రైనేజి పేరుకుపోతే అనారోగ్యం బారినపడతారని కాబట్టి ప్రతి ఒక్కరు వారివారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై ఎన్డీయే కూటమి నేతలకు దిశానిర్దేశం**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించి, మరోసారి సత్తా చాటాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవి అధ్యక్షతన డివిజన్ అధ్యక్ష, కార్యవర్గంతో పాటు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్, రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అన్ని అనుబంధ కమిటీలు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల, కమిటీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఎంతో అనుభవం కలిగిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తిని మనం గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి డివిజన్‌లో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

**గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్‌లోని రెడ్డి కాళాశాల పరిసర ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ అరాచకాలు తట్టుకోలేకపోతున్నామని, వారిని నుండి తమకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే మాధవి ఎదుట పలువురు బాధితులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు. గుంటూరు రెడ్డికళాశాలను అడ్డగా మార్చుకుని గంజాయి బ్యాచ్ పెట్రేగిపోతున్నారని, ప్రశ్నించిన తమపై భౌతికదాడులకు దిగుతున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే మాధవి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని హామీ ఇచ్చారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పుట్టా

◆హర్షం వ్యక్తం చేస్తున్న పల్లె ప్రజలు

మైదుకూరు (చైతన్యరథం): పురపాలక పరిధిలోని ఎల్లంపల్లి, శెట్టివారిపల్లె, చిన్నయ్యగారి పల్లె తదితర గ్రామాల ప్రజల జీవనాధారం ఆ రెండు చెరువులే.. ఆ రెండు చెరువులకు గత కొంతకాలంగా కృష్ణమ్మ కరుణ లేకుండా పోయింది.. మొన్న



అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు చెరువు కింది రైతాంగానికి, ప్రజలకు ఎలాగైనా కృష్ణమ్మను చెరువుల వద్దకు రప్పిస్తా.. మీ కళ్ళల్లో ఆనందం తెప్పిస్తా అన్న మాటలు 100 రోజుల కాలంలోనే ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నిజం చేసి చూపించారు. సదరు ఆ రెండు చెరువులను కృష్ణమ్మ జలాలతో నింపారు. శెట్టివారిపల్లె చెరువు నిండిపోవడం.. అలుగు ద్వారా కృష్ణమ్మ ప్రవహించి.. శ్రీ తిరుమలనాధుని పాదాల చెంతన ఉన్న చెరువును ముద్దాడింది.. తన అందాలతో ఆ పల్లె జనాలకు ఆనంద బాష్పాలు రప్పించింది.. ఇంతేముంది ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న తమ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఆ ప్రాంత ప్రజల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం మైదుకూరు పురపాలక సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఎల్లంపల్లి, శెట్టి వారి పల్లి, చిన్నయ్య గారి పల్లె గ్రామ ప్రజలు తమ ఆనందాల మధ్య ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# పెండింగ్‌లో ఉన్న రూ.530 కోట్ల ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలి

◆బకాయిలు విడుదల చేయాలని కోరిన రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు
◆పంచాయతీరాజ్ కమిషనర్, డైరెక్టర్‌కు వినతిపత్రాలు అందజేత



అమరావతి (చైతన్యరథం): 2018, 2019 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం పెండింగ్‌లో ఉన్న బకాయిలు రూ.530 కోట్లు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ఉపాధిహామీ మండలి మాజీ సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి, శ్రీనివాసమూర్తి, పోతుగంటి పీరయ్య, మొవ్వ లక్ష్మీ సుభాషిని పంచాయతీరాజ్ కమిషనర్‌ను కోరారు. మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్ యం. కృష్ణ తేజ, డైరెక్టర్ షణ్ముక్ కుమార్‌ని కలిసి పెండింగ్ బిల్లులు విడుదల కోసం చర్చించారు. క్యూసీ రికవరీ కింద రూ.178 కోట్లు 21% తాలూకా బకాయిలు రూ.328 కోట్లు, 6% తాలూకా బకాయిలు రూ.28 కోట్లు మొత్తం కలిసి రూ. 530 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఉపాధి హామీ నిధులు పెండింగ్ లో పెట్టిందని, టీడీపీ హయాంలో పనులు చేపట్టారనే కారణంతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ బిల్లులను నిలిపివేశారని అన్నారు. దీంతో వైసీపీ పాలనలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, గ్రామ అభ్యుదయ కమిటీలు, చిన్నచిన్న గుత్తేదారులు నానా ఇబ్బందులు పెట్టారని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం సిమెంట్ రోడ్లు, అంగన్వాడి బిల్డింగులు, పంచాయతీరాజ్ బిల్డింగులు, స్త్రీ శక్తి భవనాలు, సంపద తయారీ కేంద్రాలు, పంట కుంటలు పనులు చేసిన పాపానికి ఐదు సంవత్సరాలపాటు వైసీపీ ప్రభుత్వం బిల్లుల చెల్లించలేదన్నారు. దీంతో ఆపనులు చేపట్టిన పలువురు కాంట్రాక్టర్లు అప్పులపాలై ఉన్న అస్తుల అమ్ముకున్నారని, మరికొంతమంది అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు అండగా నిలబడి బాధితుల తరఫున హైకోర్టులో న్యాయ పోరాటం చేయగా సుమారుగా రూ.4,000 కోట్ల వరకు గుత్తేదారులకు పెండింగ్ బిల్లులను వైసీపీ ప్రభుత్వంచే చెల్లించగలిగామన్నారు. వైసిపి ప్రభుత్వం అక్రమంగా నిలిపివేసిన మిగిలిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయలాని కమిషనర్ యం.కృష్ణ తేజాను కోరగా, సానుకూలంగా స్పందించారని రాష్ట్ర ఉపాధిహామీ మండలి మాజీ సభ్యులు తెలిపారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

◆ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురం (చైతన్యరథం): గత జగన్ ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యల నుండి విముక్తుల్ని చేయడానికే ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నట్టు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు అమలాపురం రూరల్ ఈదరపల్లి గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, అలాగే స్థానికంగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్... వినతులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని ఆనందరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు పాల్గొన్నారు.



**ఇటీవల వచ్చిన వరదల కారణంగా పెనుగంచిప్రోలు మంచినీటి పైపులైను దెబ్బతినడంతో మరమ్మత్తు పనులను మంగళవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తు పనులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.**



# మంత్రి నారా లోకేష్ సహకారంతో 70 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

◆శిక్షణ పొందిన 64వ బ్యాచ్ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికెట్లు అందజేత

మంగళగిరి (చైతన్యరథం): మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 64వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కుట్టుమిషన్లు అందజేశారు. ?మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు అరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మహిళా ఆర్థిక స్వావలంబన సాధించేలా మంత్రి నారా లోకేష్ స్త్రీశక్తిని ఏర్పాటు చేసి ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. స్త్రీశక్తిని సద్వినియోగపరచుకొని మహిళలు వారి జీవనోపాధి మెరుగుపరచుకోవాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. దీపావళి నుంచి సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా కార్యదర్శి ఉడత లావణ్య, మంగళగిరి మండల తెలుగు మహిళా నాయకురాలు భారతి, కోనేరు దుర్గ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

◆ కాంగ్రెస్ ఆశలు ఆవిరి



రెండుసార్లు వరుసగా అధికారంలో ఉండటంతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు కమలం పార్టీపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చనే 'ఎగ్జిట్ పోల్స్' అంచనాలు తలకిందులు చేస్తూ భారతీయ జనతా పార్టీ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసింది. 48 సీట్లు గెలుచుకుని వరుసగా 'హ్యాట్రిక్' విజయంతో సరికొత్త రికార్డు సృష్టించింది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 46 సీట్ల మెజారిటీ మార్క్‌ను సునాయాసంగా దాటడంతో బీజేపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. హర్యానాలో ఒక పార్టీ వరుసగా మూడుసార్లు అధికారంలోకి రావడం కూడా ఇదే మొదటిసారి. గత హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన 41 (ఉదయంపూర్ ఉప ఎన్నికతో కలిపి) సీట్ల కంటే ఈసారి ఎక్కువ సీట్లు సాధించడం ద్వారా బీజేపీ సరికొత్త రికార్డును సైతం సాధించింది.

పదేళ్ల తర్వాత హర్యానాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందంటూ మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తలకిందులయ్యాయి. అధికారంపై ఆశలు పెట్టుకున్న కాంగ్రెస్ 37 సీట్లతో మ్యాజిక్ మార్క్‌కు దూరంగా ఉండిపోయింది. ఐఎన్ఎల్‌డీ 2 సీట్లకే పరిమితం కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ ఖాతా కూడా తెరవకుండా చప్పగా చల్లారిపోయింది. ఇతరులు 3 సీట్లు దక్కించుకున్నారు.

### బీజేపీ శ్రేణుల సంబరాలు

హిందీ హార్ట్‌ల్యాండ్‌గా చెప్పుకునే హర్యానాలో గెలుపు బీజేపీలో సరికొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందనే చెప్పాలి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి బలం పెరగడం, త్వరలో జార్ఖండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండటం కూడా హర్యానాలో గెలుపు బీజేపీకి అనివార్యమైంది. ఈనేపథ్యంలో హర్యానాను నిలబెట్టుకోవడం ద్వారా బీజేపీ మరోసారి సత్తా చాటుకుంది.

# జమ్ము కశ్మీర్ పీఠం ఎన్‌సీ-కాంగ్రెస్‌దే

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జమ్మూ అండ్ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ -కాంగ్రెస్ కూటమి మెజారిటీ మార్క్‌ను దాటి అధికార పీఠాన్ని ఖాయం చేసుకుంది. ఏకైక పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ 42 సీట్లు కైవసం చేసుకోగా, భాగస్వామ్య కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు, మరో భాగస్వామ్య పార్టీ సీపీఎం ఒక స్థానాన్ని గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 48 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను కూటమి దక్కించుకుంది.

2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చతికిలపడిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఈ ఎన్నికల్లో తిరిగి పూర్తి స్థాయిలో తమ సత్తాను చాటుకుంది. ఎన్‌సీ పార్టీ సొంతంగా 42 సీట్లు గెలుచుకోవడం, ఒమర్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. 2009 నుంచి 2015 వరకూ ఆయన గతంలో ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈసారి ఎన్నికల్లో బుద్గాం, గందర్‌బల్ నియోజకవర్గాల నుంచి ఒమర్ పోటీ చేయగా, రెండింట్లోనూ ఆయన విజయం సాధించారు. ఎన్‌సీ భాగస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ అంచనాలకు అనుగుణంగా ఫలితాలను రాబట్టలేకపోయింది. కేవలం 6 నియోజకవర్గాల్లో గెలిచింది. బీజేపీ 29 సీట్లు గెలుచుకుని



జమ్మూకశ్మీర్‌లో రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది. జమ్మూకశ్మీర్‌లో బీజేపి ఇన్ని సీట్లు గెలుచుకోవడం కూడా రికార్డే. 2014లో 28 సీట్లు గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని పీడీపీకి ఈసారి గట్టి దెబ్బ పడింది. కేవలం 3 సీట్లకే పరిమితమైంది. కుప్వారా, ట్రాల్, పుల్వామాలో పీడీపీ గెలిచింది. దోడా అసెంబ్లీ నియోజకవర్గంలో 'ఆమ్ ఆద్మీ పార్టీ' గెలిచి జమ్మూకశ్మీర్‌లో ఖాతా తెరిచింది. ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు కూడా గెలుపొందారు.

### ఒమర్‌కే సీఎం పగ్గాలు

ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి తమకు సీట్లు వచ్చినట్టు ఫలితాల అనంతరం ఒమర్ అబ్దుల్లా ప్రకటించుకోగా, ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ఎన్‌సీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు.

# 10, 11 తేదీల్లో పీఎం మోదీ లావోస్ పర్యటన



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు లావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. అక్టోబర్ 10, 11 తేదీల్లో ఆయన లావోస్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈసందర్భంగా మోదీ 21వ ఆసియన్-ఇండియా సమ్మిట్, 19వ ఈస్ట్ ఏషియా సదస్సులో పాల్గొననున్నారని పేర్కొంది. ప్రస్తుతం ఆసియాన్-ఇండియాకు లావోస్ అధ్యక్షత వహిస్తోంది. ఈ సమావేశాల్లో భారత్ వివిధ దేశాలతో భాగస్వామ్య ప్రాంతీయ ప్రాముఖ్యం కలిగిన అంశాలపై చర్చించే అవకాశముందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా మోదీ ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక విషయాలకు సంబంధించిన సమావేశాల్లోనూ పాల్గొననున్నారని సమాచారం. "భారతదేశంలో యాక్ట్ ఈస్ట్ పాలసీ వచ్చి దశాబ్దకాలం అవుతోంది. ఈ పాలసీ ఇండో-పసిఫిక్ అభివృద్ధికి కీలక స్తంభం వంటిది" అని విదేశాంగ శాఖ పేర్కొంది.

కాగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వేళ ప్రధాని నరేంద్ర మోదీ ఇరుదేశాలను సందర్శించి.. యుద్ధం ముగింపు విషయంలో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన ఇటలీ, అమెరికాలోనూ పర్యటించారు. ప్రస్తుతం మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత పర్యటనలో ఉన్నారు. ఇందులో భాగంగా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీతో విస్తృతస్థాయిలో సమాలోచనలు జరిపారు.

# జమ్మూ-కశ్మీర్ కాబోయే సీఎం ఒమర్ అబ్దుల్లా

◆ నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు

శ్రీనగర్ : జమ్మూ-కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ఓటర్లు స్పష్టమైన తీర్పునిచ్చారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి జమ్మూ కశ్మీర్ ఓటరు అధికారాన్ని కట్టబెట్టాడు. ఈనేపథ్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా మంగళవారం శ్రీనగర్‌లో కీలక ప్రకటన చేశారు. రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రిగా పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లానే అని ఆయన ప్రకటించారు. దశాబ్దం తర్వాత జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు కచ్చితమైన తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. అల్లా సైతం తమ ప్రార్థనలను ఆలకించారని ఈ సందర్భంగా తెలిపారు.

తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే.. జైల్లో ఉన్న అమాయక ప్రజలను బయటకు తీసుకువస్తామన్నారు. అలాగే మీడియాకు సైతం స్వేచ్ఛ లభించినట్లు అయిందని చెప్పారు. హిందువులు, ముస్లింల మధ్య బంధాన్ని మరింత దృఢపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇక జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తీసుకువచ్చేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో కలిసి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇక హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఓటమిపై సైతం ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత కలహాలే ఆ పార్టీ ఓటమికి కారణమని ఫరూక్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు.

# తాజ్‌మహల్‌ను సందర్శించిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీకి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన తాజ్‌మహల్‌ను సందర్శించారు. మాల్దీవుల ప్రథమ మహిళ సాజిదా మొహమ్మద్‌తో కలిసి ఆగ్రా చేరుకున్న ముయిజ్జు.. తాజ్ అందాలను వీక్షించి ఫొటోలు దిగారు.

మరోవైపు తన పర్యటనలో భాగంగా రెండో రోజైన సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీతో ముయిజ్జుల సమావేశమయ్యారు. సమావేశం అనంతరం జరిగిన జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మొయిజ్జు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను భారత్‌కు ఆహ్వానించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది



ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కూడా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. మాల్దీవులలో పర్యటించే వారిలో భారతీయులే అధికం కావడంతో వీరి సమావేశంలో టూరిజం అంశం కూడా ప్రధానంగా చర్చకొచ్చింది. ఇప్పటికే ఎంతో మంది భారతీయులు మాల్దీవులను సందర్శిస్తుంటారని.. భవిష్యత్తులో మరింత మంది సందర్శిస్తారని కోరుకుంటు న్నానని మొయిజ్జు అన్నారు.

'మాల్దీవులకు అవసరం వచ్చిన ప్రతిసారి భారత్ వెన్నంటి ఉంది. స్నేహ హస్తం అందిస్తోంది. అలాగే తమ దేశ ఆర్థికాభివృద్ధిలో భారత్‌ది ఎంతో కీలక పాత్ర' అని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి మాల్దీవులకు అండగా నిలుస్తోన్న ప్రధాని మోదీతోపాటు భారతీయులకు తాను కృతజ్ఞతలు చెప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్, మాల్దీవుల బంధం వందల ఏళ్ల నాటిదన్నారు.

### కోల్‌కతా ఆర్జీ కర్ జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసు

# 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది రాజీనామా

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా ఆర్జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థిని హత్యాచారం ఘటనలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్షకు సీనియర్ వైద్యులు, ఫ్యాకల్టీ సభ్యులు మద్దతు ప్రకటించారు. మంగళవారం ఉదయం 15 మంది సీనియర్ వైద్యులు జూడాల నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించగా.. తాజాగా ఆర్జీ కర్ ఆస్పత్రిలోని 50 మంది సీనియర్ వైద్యులు, బోధనా సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వీరంతా రాజీనామా పత్రంపై సంతకాలు చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

ఆర్జీ కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇవ్వడంతో 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు



విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. ఈక్రమంలోనే తమ భద్రతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేవని పేర్కొంటూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుంది.

# ఎన్నికల్లో అతి విశ్వాసం పనికిరాదు

◆ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలు

◆ హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం

న్యూఢిల్లీ: ఏ ఎన్నికల్లోనైనా అతి విశ్వాసం పనికిరాదని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఒంటరిగా బరిలోకి దిగి చతికిలబడింది. ఈ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. "ఎన్నికలు సమీపిస్తున్నాయి. వాటిని మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతి విశ్వాసంతో ఉండకూడదనేది ఈ ఎన్నికలు నేర్పిన పాఠం. ప్రతి ఎన్నిక, ప్రతి స్థానం కఠినమైనదే. విజయం కోసం కష్టపడి పనిచేయాలి. అంతర్గత పోరు ఉండకూడదు" అని పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడం వల్ల ఓట్లు చీలడం బీజేపీకి లాభించిందనే చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని అంచనా వేసిన హస్తం పార్టీ ఆశలు తలకిందులయ్యాయి. ఇక త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ఫలితాలతో ఆప్ అప్రమత్తంగా వ్యవహరించనుంది.

